నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
1
మెదక్
బుధవారం | 12 ఫిబ్రవరి 2025 | www.navatelangana.com

స్టాప్ ఉన్నా.. బస్సులు రావడం లేదు



నవతెలంగాణ-చౌటకూర్

సంగారెడ్డి నుంచి వచ్చే నారాయణఖేడ్, సంగారెడ్డి డిపోలకు చెందిన ఎక్స్‌ప్రెస్ బస్సులకు చౌటకూర్ గ్రామంలో స్టాప్ ఉన్నప్పటికీ.. బస్సులు మాత్రం గ్రామంలో నుంచి వెళ్లడం లేదని గ్రామస్తులు, ప్రభుత్వ ఉద్యోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. జాతీయ రహదారి (నేషనల్ హైవే 161 రోడ్డు) గ్రామం బయట నుంచి బైపాస్ రోడ్డు వేయడంతో ఎక్స్‌ప్రెస్ బస్సులు గ్రామంలోకి రాకుండా బైపాస్ నుంచి వెళ్తున్నాయి. ముఖ్యంగా అల్లాదుర్గ్, నారాయ ణఖేడ్ ప్రాంతాల్లో ప్రభుత్వ, ప్రయివేటు ఉద్యోగాలు చేసేవారు అధికంగా ఉంటారని.. అయితే సమయానికి బస్సులు రాకపోవడంతో సకాలంలో విధులకు హాజరుకాలేకపోతున్నామని వారు వాపోతున్నారు. ఎక్స్‌ప్రెస్ బస్సులు గ్రామంలో నుంచి వెళ్లే విధంగా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తు న్నారు. బస్సులు గ్రామంలో నుంచి వెళ్లకపోతే ధర్నాలు చేస్తామని హెచ్చరించారు.

హరీశ్‌రావుకి కృతజ్ఞతలు తెలిపిన మహమ్మద్ యాకుబ్



నవతెలంగాణ-జహీరాబాద్

మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు ఆర్థిక సాయంతో జహీరాబాద్ పట్టణ బీఆర్ఎస్ మాజీ అధ్యక్షుడు, ఉద్యమకా రుడు మహమ్మద్ యాకూబ్ తనయుడు మహమ్మద్ ఫహాద్ బ్యాచిలర్ ఆఫ్ డెంటల్ సర్జన్ బీడీఎస్ కోర్సులు పూర్తి చేసి ఉత్తీర్ణత సాధించాడు. దాంతో యాకూబ్ అతడి కొడుకుతో కలిసి హైదరాబాద్ లోని హరీశ్ రావు నివాసానికి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం హరీశ్‌రావు చేతుల మీదుగా పట్టా పొందారు. ఈ సందర్భంగా హరీష్ రావు మాట్లాడుతూ.. ఎంతో నమ్మకంతో ఆర్థిక సాయం చేసినందుకు నమ్మకాన్ని వమ్ము చేయకుండా మంచిగా చదివి ప్రయోజకుడు అయ్యాడని శాలువా కప్పి సన్మానించి, మిఠాయి తినిపించి అభినందిం చారు. పేదవారికి ఉచితంగా వైద్యం చేయాలని డాక్టర్ ఫహాద్‌ను హరీశ్‌రావు కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకుడు నామ రవి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

డంపింగ్ యార్డ్ వస్తే... జీవ వైవిధ్యం విధ్వంసం





- నర్సాపూర్ అడవుల్లో కార్చిచ్చు
- విపరీతమైన వాయు, జల కాలుష్యం
- పక్షులు, పశు, మత్స్య సంపదకు ముప్పు
- జీవనాధారమైన పాడి, పంటలకు దూరం
- జీహెచ్‌ఎంసీ చెప్పే యూరోపియన్ టెక్నాలజీ సేఫ్టీయేనా..?
- ప్యారానగర్‌లో రోజుకు 2 వేల మెట్రిక్ టన్నుల చెత్త

నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిది

అభివృద్ధితో సంబంధం లేకుండా అన్ని దేశాల్లో ఉపయోగించే అత్యంత సాధారణ వ్యర్థ నిర్వహణ పద్దతుల్లో ల్యాండ్ ఫిల్లింగ్ ఒకటి. (డంపింగ్ యార్డ్) ప్రమాదకర వ్యర్థాలు, పారిశ్రామిక వ్యర్థాలు, మున్సిపల్ ఘన వ్యర్థాలు ఇలా మూడు రకాల వ్యర్థాల నిర్వహణ కోసం డంపింగ్ యార్డ్‌లు పెడతున్నారు. ల్యాండ్ ఫిల్ వల్ల పర్యావరణ, ఆరోగ్య సంబంధిత సమస్యలొస్తున్నాయి. డంపింగ్ యార్డ్‌ల వల్ల గాలి, భూమి, జల, ప్రజారోగ్యం ఇలా నాలుగు రకాల కాలుష్యాలకు కారణమవుతున్నాయి. జీవ వైవిద్యం విధ్వంసం అయ్యే ప్రమాదముంది. ఇప్పటికే మన పక్కనే ఉన్న జవహరనగర్ చెత్త డంపింగ్ యార్డ్ వల్ల అనేక సమస్యల్ని ఎదుర్కొంటున్నాం. మళ్లీ యూరోపియన్ టెక్నాలజీ పేర ప్యారానగర్‌లో డంపింగ్ యార్డ్‌ను నెలకొల్పేందుకు జీహెచ్‌ఎంసీ పూనుకుంది. డంపింగ్ యార్డ్ రద్దు కోసం ప్రజా ఉద్యమం నడుస్తోంది.

నర్సాపూర్ అడవుల్లో కారు చిచ్చు

ఉమ్మడి మెదక్ జిల్లా మణిహారంగా ఉన్న నర్సాపూర్ అడవులు సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, సిద్దిపేట జిల్లాల మధ్య విస్తరించి ఉన్నాయి. ఎంతో అద్భుతంగా అహ్లాదకరంగా దర్శన మిచ్చే అడవులు హైదరాబాద్‌కు అతి సమీపంలో ఉన్నందున అర్బన్ పార్క్‌ను ఏర్పాటు చేశారు. 1752 హెక్టార్ల విస్తీర్ణంలో విస్తరించి ఉన్న అడవుల్లో చెన్నంగి, గుప్పెర, తాని, తెల్లమద్ది, తెల్లబిట్ల, టేకు, బిల్లగోడిశె, మోదుగ, విప్ప, సీతాఫలం వంటి చెట్లతో ఏపుగా దట్టంగా కనిపించే అడవి అందచందాలు చూపరుల మనుసును ఉల్లాసపరుస్తాయి. వివిద రకాలైన జంతువులకు, పక్షులకు నిలయంగా మారింది. జింకలు, కొండగొర్రెలు, తోడేళ్లు, కోతులు, కుందేళ్లు, నెమళ్లు వందల రకాల పక్షులు, ఇతర జీవరాసులకు నెలవాలంగా మారింది. పచ్చదనం, కాలుష్యరహిత వాతావరణంతో కనిపించే అడవులు పర్యాటకంగాను ప్రసిద్ది చెందింది. సినిమాలు, సీరియల్స్ షూటింగ్స్ జరుగుతున్నాయి. అటవీ ప్రాంతంలో చాకరిమెట్ల అంజనేయస్వామి, ముత్యాలమ్మ, మేడలమ్మ, పలుగు పోచమ్మ, తునికి నల్లపోచమ్మ వంటి ప్రసిద్ద ఆలయాలున్నాయి. వన భోజనాలు, విడిది కేంద్రాలు, వ్యవసాయ క్షేత్రాలకు నిలయంగా ఉంది. ఇప్పుడు ఆ అడవి అంచున చెత్త కుంపటి రాజేస్తే అది క్రమంగా అడవంతా అంటుకుని జీవ వైవిధ్యాన్ని ధ్వంసం చేస్తుందని పర్యావరణ వేత్తలు పేర్కొంటున్నారు. గాలి, జల, భూమి కాలుష్యంతో పక్షలు, ఇతర జీవరాసులే కాకుండా పాడి పశువులు, చెర్వులు, కుంటల్లో మత్స్య సంపదకు ముప్పు వాటిళ్లుతుంది.

పాడి పంటల నిలయం గుమ్మడిదల ప్రాంతం

గుమ్మడిదల మండలంలోని నల్లవల్లి, ప్యారానగర్, కొత్తపల్లి, గుమ్మడిదల, లక్ష్మాపూర్, నాగిరెడ్డిగూడెం, మంబాపూర్, బొంతపల్లి, వీరన్నగూడెం, దోమడుగు, అన్నారం, అనంతారం కానుకుంట, రామిరెడ్డిబాయి, వీరారెడ్డిపల్లి ప్రాంతాలు పాడి, పంటలకు నిలయంగా ఉన్నాయి. టమాటా, క్యాలీఫ్లవర్, ఉల్లిగడ్డ, బెండ, దొండ, సోర, ఆకుకూరలు, వరి, పత్తి, జొన్న వంటి పంటలు పండిస్తున్నారు. వాణిజ్య పంటల ద్వారా రైతులు జీవనోపాధి పొందుతున్నారు. నిత్యం హైదరాబాద్ మార్కెట్‌కు ఇక్కడి నుంచే టన్నుల కొద్ది కూరగాయాలు వెళ్తున్నాయి. డంపింగ్ యార్డ్ పెట్టడం వల్ల దుర్గందపు వాసన, విషవాయులు, వ్యర్థ జలాల వల్ల పంటలు పాడై కాలుష్యమవుతాయి. తద్వారా వాటిని వినియోగిస్తే అనేక వ్యాధుల పాలవుతారు.



దీంతో రైతులు పంటల సాగుకే దూరం అయ్యే ప్రమాదం నెలకొంటుంది. అదే విధంగా పాడి పరిశ్రమకు కూడా బలంగా ఉంది. గేదెలు, ఆవుల పెంపకం అధికంగా ఉంది. హైదరాబాద్ సమీపంలో ఉండడంతో పాల వ్యాపారం లాభసాటిగా ఉంది. దీంతో వ్యవసాయంతో పాటు పాడి పశువుల్ని కూడా పెంచుతున్నారు. డంపింగ్ వల్ల పంటలు దెబ్బతినమే కాకుండా పచ్చిక బయళ్లు కాలుష్యంగా మారితే గడ్డికూడ మొలవని పరిస్థితి వస్తది. అప్పుడు పాడి పశువుల పెంపకమే ప్రశ్నార్థకం కావడమే కాకుండా కాలుష్యకారకమైన గడ్డి, నీళ్ల తీసుకోవడం ద్వారా పాలు సైతం కలుషితం అవుతాయని పర్యావరణ నిపుణులు చెబుతున్నారు.

అనేక రకాల ఆరోగ్య సమస్యలు

డంపింగ్ యార్డ్‌ల వల్ల ప్రమాదకరమైన విష వాయువులు గాల్లో కలుస్తాయంటున్నారు. సీఓ2, హెచ్2ఎస్, సీహెచ్4, ఎన్ఓఎక్స్ వంటివి గాలిలోకి విడుదలవుతాయి. ఊపిరితిత్తుల క్యాన్సర్, ఇతర కాన్సర్ వ్యాధికి గురి చేస్తాయంటున్నారు. అస్తమా, టీబీ, గొంతు, శ్వాస సంబంధిత ఆరోగ్య సమస్యలు తలెత్తితే డంపింగ్‌యార్డ్ పరిసర ప్రాంతాల్లోని జనజీవనం జీవించే పరిస్థితి ఉండదంటున్నారు. పుట్టుకతోనే అనేక లోపాలతో పుట్టడం, గర్భస్రావ సమస్యలు తలెత్తుతాయని చెబుతున్నారు.

ప్యారానగర్‌లో రోజు 2000 మెట్రిక్ టన్నుల చెత్త

ప్యారానగర్‌లో డంపింగ్ యార్డ్‌ను ఏర్పాటు చేస్తే అక్కడికి రోజుకు 2 వేల మెట్రిక్ టన్నుట చెత్తను హైదరాబాద్ నుంచి తెచ్చి పోయాలని జీహెచ్‌ఎంసీ నిర్ణయించింది. 12 ఏళ్ల క్రితమే జవహర్‌నగర్‌లో పెట్టిన డంపింగ్ యార్డ్‌లో రోజుకు 7500 మెట్రిక్ టన్నుల చెత్తను పోస్తున్నారు. అక్కడ సమస్యలు ఉత్పన్నమైనందున హైదరాబాద్‌కు నాలుగు వైపులా డంపింగ్ యార్డ్‌లు పెట్టాలని ప్రభుత్వం నిర్ణయించింది. అందుకే జీహెచ్‌ఎంసీ ప్యారానగర్‌లోని 152 ఎకరాల్లో ఏర్పాటుకు పనుల్ని మొదలు పెట్టింది. సమీప కాలంలోనే హైదరాబాద్ చెత్త 9 వేల మెట్రిక్ టన్నులకు చేరుకోనున్నందున ఆ మేరకు ప్యారానగర్‌లో 3 వేల మెట్రిక్ టన్నుల చెత్తను తెస్తారు.

జీహెచ్‌ఎంసీ అధికారులు చెబుతున్నది ఇలా..!

ప్యారానగర్ ప్లాంట్ వల్ల ఏలాంటి ప్రమాదముండదని జీహెచ్‌ఎంసీ చెబుతోంది. అధికారుల చెప్పే వివరాలు ఇలా ఉన్నాయి. అంతర్జాతీయ ప్రమాణాలతో స్టేట్ ఆఫ్ ది ఆర్ట్ ఫెసిలిటీతో ఏర్పాటు చేసే ప్లాంట్‌లో అడ్వాన్స్‌డ్ డ్రై అనరోబిక్ బయోమిథనేషన్ టెక్నాలజీ (డీఏబీటీ)తో తడిచెత్త నుంచి బయోగ్యాస్ ఉత్పత్తి అవుతుంది. కంపోస్టు ఎరువు తయారువుతుంది.

- ఆర్‌డీఎఫ్ (రెఫ్యూజ్ డిరైవ్డ్ ఫూయల్) ప్రాసెసింగ్‌తో పొడిచెత్త నుంచి విద్యుత్ ఉత్పత్తి జరుగుతుంది.
- చెత్త అనేది అసలు నిల్వ లేకుండానే ఎప్పటికప్పుడు ప్రాసెస్ అవుతుంది. చెత్త బహిరంగంగా కనిపించదు.
- డీఏబీటీతో వెలవడే బయోగ్యాస్‌ను ఇంధనంగా విద్యుత్ ఉత్పత్తికి వినియోగించుకోవచ్చు. ఆర్‌డీఎఫ్‌ను విద్యుత్ తయారీకి ఉపయోగిస్తారు.
- ఈ ప్లాంట్‌లో పనులన్నీ భూమిలోపల బంకర్లలో మూసివేసిన షెడ్లలో జరుగుతాయి. చెత్త రవాణా అయిల్ ట్యాంకర్ల మాదిరిగా పూర్తిగా మూసి ఉండే వాహనాల ద్వారా జరుగుతుంది.
- గాలిని కూడా బయో ఫిల్టర్ల ద్వారా శుద్ధి చేయడం వల్ల ఏలాంటి దుర్వాసనలు రావు.
- డ్రై డైజెసన్ టెక్నాలజీ వల్ల లీచెట్ విష జలాల సమస్య ఉండదు. చెత్త నిర్వహణలో పర్యావరణ పరంగా మేలైనది. అక్కడ ఉత్పత్తయ్యే విద్యుత్ స్థానిక అవసరాలకు సరిపోతుంది.
- రోజుకు 2 వేల మెట్రిక్ టన్నుల చెత్తతో 15 మెగావాట్ల విద్యుత్, 270 టన్నుల బయోగ్యాస్ ఉత్పత్తి అవుతుంది.

మీ సేవాల్లో ఆకస్మిక తనిఖీలు



నవతెలంగాణ-నారాయణఖేడ్‌రూరల్

మీసేవలో నూతన రేషన్ కార్డు, యూడీఐడీ వచ్చిన సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సంగారెడ్డి జిల్లా ఈడీఎం ఉదయ్ కుమార్ అన్నారు. ఈడీఎం మేనేజర్ ప్రదీప్‌తో కలసి నారాయణఖేడ్ పట్టణంలోని మీసేవ కేంద్రాలను మంగళవారం ఆకస్మింగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మీసేవ నిర్వాహకులు వినియోగదారులకు మెరుగైన సేవలను అందించాలని, నిర్ణీత ధర తీసుకోవాలన్నారు. వేసవి కాలం దృష్ట్యా వినియోగదారుల కోసం మంచినీటి సౌకర్యం కేంద్రంలో ఏర్పాటు చేయాలన్నారు. నూతనంగా వచ్చిన రేషన్ కార్డు, యూడీఐడీ సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

జలా వాగులో గుర్తుతెలియని శవం లభ్యం



నవతెలంగాణ-న్యాల్‌కల్

ఎల్గోయి-హద్నూర్ గ్రామ శివారులో గల జలా వాగులో గుర్తు తెలియని మహిళ శవం లభ్యమైనట్టు జహీరాబాద్ రూరల్ సీఐ జక్కుల హనుమంతు తెలిపారు. మృతురాలి వయస్సు సుమారు 45 నుంచి 50 ఏండ్ల మధ్య ఉంటుందని సీఐ చెప్పారు. ఆ మృత దేహం పూర్తి ఎముకలు తేలి ఉన్నదని.. వర్షాకాలంలో వాగులో కొట్టుకొని వచ్చినట్టుగా ఉన్నదని సీఐ చెప్పారు. మృతురాలు నల్లని స్వెటర్ ధరించిందని.. దానిపై గులాబీ రంగు ఆకుల డిజైన్ ఉన్నదన్నారు. పట్టు చీర పసుపు పచ్చరంగు కలిగి, ఆకుల డిజైన్ బార్డర్ కల్గి ఉన్నదని.. చీర ప్యూర్ పట్టు కాకుండా పాలిష్టర్ మిక్స్ అయి ఉందన్నారు. వెంట్రుకలు తెలుపు-నలుపు మిక్స్ ఉన్నాయని.. ఆమె చనిపోయి సుమారు 4 నెలలు అయి ఉంటుందని సీఐ చెప్పారు. ఈ మేరకు హద్నూర్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు తెలిపారు.

తేర్పోల్‌లో అక్రమ మట్టి రవాణ



- పట్టపగలే యథేచ్ఛగా తరలింపు
- సమాచారం ఇచ్చిన వాహనాలను పట్టుకోని రెవెన్యూ అధికారులు!

నవతెలంగాణ-కొండాపూర్

మండల పరిధిలోని తెర్పోల్ గ్రామ సర్వేనెంబర్ 104లో గల ప్రభుత్వ భూమిలో నుంచి ఎలాంటి అనుమ తులు లేకుండా కొందరు ఇష్టా రాజ్యంగా మట్టిని తరలిస్తు_న్నారు. రెవెన్యూ కార్యాల యానికి కూత వేటు దూరంలో ఉన్నప్పటికీ.. మంగళవారం రోజున ఈ మట్టి తరలింపు యథేచ్ఛగా జరిగింది. ప్రభుత్వ భూమిలో నుంచి గ్రామం వైపు అక్రమంగా మట్టి తరలిస్తుంటే రెవెన్యూ అధికారులు మాత్రం తమకేం సంబంధం లేదన్నట్టుగా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని స్థాని కులు మండిపడుతున్నారు. ఈ సమాచారాన్ని తహసీల్దార్‌కు అందజేసినా పట్టించుకోలేదని ఆరోపించారు. దాదాపు 10 నుంచి 15 ట్రాక్టర్లు, ఒక జేసీబీ దాదాపు 50 నుంచి 80 ట్రిప్పుల వరకు పట్టపగలు అక్రమంగా మట్టి తరలిస్తున్నారని తహసీల్దార్‌తోపాటు ఆర్ఐలకు సమాచారం ఇవ్వగా.. వాహనాలన్నీ అక్కడినుంచి వెళ్లిపోయిన తర్వాత వీఆర్ఏను తూతూమంత్రంగా అక్కడికి పంపించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మండల కేంద్రానికి మూడు కిలోమీటర్ల దూరంలో అక్రమాలు జరుగుతున్నా.. అధికారులు పట్టించుకోకపోవడం విడ్డూరమన్నారు. అధికారులు అనుకుంటే వాహన నెంబర్ల ద్వారా పోలీస్ సహాయంతో ఎంక్వయిరీ అన్ని వాహనాలను తీసు కొచ్చి సిజ్ లేదా జరిమానా వేసే అవకాశం రెవెన్యూ అధికారులకు ఉంటుంది.

మృతుని కుటుంబానికి చంద్రశేఖర్‌రెడ్డి రామర్శ



నవతెలంగాణ-మనూర్

మండలంలోని దుదగొండ గ్రామానికి చెందిన ఎబిలెజర్ అనారోగ్యంతో మంగళవారం మృతి చెందాడు. ఈ విషయం తెలిసి డీసీసీ ప్రధాన కార్యదర్శి పి.చంద్రశేఖర్‌రెడ్డి వెంటనే మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించారు. ధైర్యంగా ఉండాలని భరోసానిచ్చారు. ఆయన తోపాటు మాజీ సర్పంచ్ రాజు, నాయకులు మోహన్ రెడ్డి, గ్రామస్థులు ఉన్నారు.

విష్ణువర్ధన్‌రెడ్డికి సత్కారం



నవతెలంగాణ-సంగారెడ్డి

సంగారెడ్డి బార్ అసోసియేషన్ అధ్యక్షులు విష్ణువర్ధన్‌రెడ్డి ఆధ్వర్యంలో న్యాయవాదులను మహా కుంభమేళాను యాత్రకు తీసుకొని వెళ్లి ప్రయాగ్ రాజ్ లో పుణ్య స్నానాలు చేయించి క్షేమంగా తిరిగి తీసుకు వచ్చిన సందర్భంగా సంగారెడ్డి బార్ అసోసియేషన్ కార్యవర్గ సభ్యుడు వినోద్ కుమార్ ఆధ్వర్యంలో విష్ణువర్ధన్ రెడ్డి ని ఘనంగా సన్మానించి మేమెంటో అందజేశారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ సెక్రటరీ అంబరీష్, న్యాయవాదులు రాములు, సతీష్, శీను, మహా కుంభమేళాకు వెళ్లి వచ్చినా న్యాయవాదులు పాల్గొన్నారు .

రేషన్‌కార్డుల డాటా ఎంట్రీ ప్రక్రియ మొదలు




నవతెలంగాణ-న్యాల్‌కల్

రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ప్రజాపాలన గ్రామసభలో స్వీకరించిన రేషన్‌కార్డుల డాటా ఎంట్రీ నమోదు ప్రక్రియను మొదలుపెట్టినట్టు తహసీల్దార్ భూపాల్ తెలిపారు. మండలంలోని గ్రామసభలో మొత్తం 4,316 నూతన రేషన్‌కార్డుల దరఖాస్తులు వచ్చాయన్నారు. రేషన్ కార్డు లబ్ధిదారుల ఫోన్‌నెంబర్, పూర్తి వివరాలు కంప్యూటర్ డేటా ఎంట్రీలో నమోదు చేస్తామన్నారు. అనంతరం న్యాల్‌కల్‌లో మీసేవ సెంటర్లను రేషన్ కార్డు ఎంట్రీ ప్రక్రియ కొనసాగుతుందా లేదా అని ఉప తహసిల్దార్ రాజిరెడ్డి, ఆర్ఐ శ్యామ్‌రావు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డాటా ఎంట్రీ ఆపరేటర్లు కాసిం, బిక్షపతి తదితరులున్నారు.

ఇసుక ఫిల్టర్ స్థావరాలపై దాడులు

- రూ.6 కోట్ల విలువ గల ప్రాపర్టీ సీజ్
- పోలీసుల అదుపులో 32 మంది
- వివరాలు వెల్లడించిన ఎస్పీ చెన్నూరి రూపేష్



నవతెలంగాణ-కంది

మండలంలోని బ్యాతోల్, సంగారెడ్డి పరిధిలోని ఇస్మాయిల్ పేట గ్రామ శివార్లలో ఇసుక పిల్టర్లను టాస్క్ ఫోర్స్ పోలీసులు కూల్చివేశారు. రూ.6కోట్ల విలువ ల ప్రాపర్టీ సీజ్ చేశారు. ఇందుకు సంబంధించిన వివరాలను ఎస్పీ రూపేష్ కుమార్ వివరించారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. ఇస్మాయిల్‌ఖాన్‌పేట్, బ్యాతోల్ గ్రామ శివారుల్లో కొంత మంది ఇసుక ఫిల్టర్ స్థావరాలను ఏర్పాటు చేసుకొని, భూసారాన్ని తగ్గించే విధంగా మట్టిని తవ్వి, అందులోంచి ఇసుకను అక్రమ ఇసుక దందాలకు పాల్పడుతున్నారని నమ్మదగని సమాచారం అందింది. దాంతో జిల్లా టాస్క్ ఫోర్స్ పోలీసులు, స్పెషల్ పార్టీ టీమ్స్ రెండు బృందాలుగా ఏర్పడి ఆ స్థావరాలపై మంగళవారం దాడులు చేశారు. ఈ దాడుల్లో ఇస్మాయిల్ ఖాన్‌పేట్ గ్రామ శివారులో గల ఇసుక ఫిల్టర్ వద్ద 3-ఇటాచీలు, 2-జేసీబీ లు, 5- ట్రాక్టర్, ట్రాలీ, 10-ట్రాక్టర్ ఇంజెన్స్, బ్యాతోల్ గ్రామ శివారులో గల ఇసుక ఫిల్టర్ వద్ద 3-ఇటాచీలను పట్టుకుని సీజ్ చేశారు. మొత్త ంగా 32 మందిని అదుపులోకి తీసుకొని తదుపరి విచారణ కొరకు సంగారెడ్డి రూరల్ పోలీసు స్టేషన్‌కు తరలించినట్టు ఎస్పీ చెప్పారు. జిల్లాలో ఎవరైనా అక్రమ ఇసుక ఫిల్టర్ స్థావ రాలను ఏర్పాటు చేసినట్లు తెలిస్తే క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. టాస్క్‌ను విజయవంతం చేసిన టాస్క్‌ఫోర్స్ సిబ్బందికి,స్పెషల్ టీమ్స్‌కు జిల్లా ఎస్పీ అభినందనలు తెలిపారు.

మల్లికార్జున స్వామి ఉత్సవాల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే



నవతెలంగాణ-జోగిపేట

జోగిపేట పట్టణంలో శ్రీ కేతకీ భ్రమ రాంబ మల్లికార్జున స్వామి విగ్రహ ప్రతిష్ఠ సందర్భంగా మంగళవారం చేపట్టిన బోనాల ఉత్సవాల్లో అందోల్ మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ పాల్గొన్నారు. ఆలయంలో ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. అంతకు ముందు జోగిపేటలోని బెల్లం గౌని నుంచి గొల్ల కురుమలు బోనాల ఊరేగింపును ఆలయం వరకు నిర్వహించారు. ఆలయం వద్ద అందోల్ జోగిపేట మున్సిపల్ 17వ వార్డు మాజీ కౌన్సిలర్ ఆకుల చిట్టిబాబు ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. అంతకు ముందు బీఆర్ఎస్ కార్యాలయంలో పార్టీ క్యాలెండర్, డైరీని ఆవిష్క రించారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ మాజీ వైస్ చైర్మెన్ పి జైపాల్ రెడ్డి, మున్సిపల్ మాజీ చైర్మెన్ గూడెం మల్లయ్య, మాజీ మార్కెట్ చైర్మెన్ డిబి. నాగభూషణం, మాజీ జెడ్పీటీసీ మీనాక్షి సాయి కుమార్, మాజీ ఎంపీపీ జోగు బాలయ్య, నాయకులు లక్ష్మీకాంత్ రెడ్డి, లింగా గౌడ్, చాపల వెంకటేశం, ఎ.శంకరయ్య, బి. వీరప్ప, నర్సింలు, బిర్ల శంకర్, మహేష్ యాదవ్, నాయికోటి అశోక్, ఉస నాగరాజు, సంతోష్, ఆలయ కమిటీ నిర్వాహకులు పాల్గొన్నారు.

సృజనాత్మకతను రేకెత్తించిన ఒరిగామి వర్క్‌షాప్

- అరుణ్ దేశాయ్ నేతృత్వంలో కాగితం మడతపెట్టే కళపై రెండు రోజుల శిక్షణ



నవతెలంగాణ-పటాన్‌చెరు

హైదరాబాద్‌లోని గీతం స్కూల్ ఆఫ్ ఆర్కిటెక్చర్ ఇటీవల ఒక స్ఫూర్తిదాయకమైన ఒరిగామి వర్క్ షాపును నిర్వహించింది. ఇది తొలి ఏడాది విద్యార్థులకు కాగితం మడత పెట్టే క్లిష్టమైన కళ, దాని నిర్మాణ అనువర్తనాలను పరిచయం చేయడానికి రూపొందించారు. గణితశాస్త్ర అసోసియేట్ ప్రొఫెసర్, భారతదేశ ఏకైక పేపర్ ఇంజనీర్ అరుణ్ దేశాయ్ నేతృత్వంలో జరిగిన ఈ వర్క్ షాప్ విద్యార్థులకు సృజనాత్మకత, సాంస్కృతిక వారసత్వం, సాంకేతిక నైపుణ్య అభివృద్ధిలపై లోతైన అవగాహనను కల్పించింది. ఆచరణాత్మక కార్యకలాపాల ద్వారా, ఇందులో పాల్గొన్న ఔత్సాహిక విద్యార్థులు ఉపరితల అభివృద్ధి పద్ధతులపై ప్రత్యేక దృష్టితో, ప్రకృతి నుంచి ప్రేరణ పొందిన కాగితం నిర్మాణం, రేఖాగణిత రూపాలకు కట్-ఫోల్డ్-కన్‌స్ట్రక్షన్ విధానాన్ని అలవరచుకున్నారు. విద్యార్థులు త్రీడీ పాప్-అప్ నిర్మాణాల యొక్క ఆకర్షణీయమైన ప్రపంచంలోకి కూడా ప్రవేశించి, నిర్మాణ రూపకల్పనలో వాటి ఆచరణాత్మక అనువర్తనాలపై అవగాహనను పెంపొందించుకున్నారు. ఈ వర్క్ షాప్ వాస్తుశిల్పులకు అవసరమైన లక్షణాలైన సృజనాత్మకత, చక్కటి నైపుణ్యాలను పెంపొం దించ డమే గాకుండా, బృంద కృషి, వినూత్న ఆలోచనలను కూడా పెంపొంది ంచింది. ఈ కార్యక్రమం కార్యశాలను అసిస్టెంట్ ప్రొఫెసర్లు శ్రుతి గవాలి, నిహారిక కమిసెట్టిల సమన్వయం చేశారు.

శ్రమ-నిర్మాణ కార్మికుల సాధికారతపై కార్యశాల..

హైదరాబాదులోని గీతం స్కూల్ ఆఫ్ ఆర్కిటెక్చర్ ఇటీవల 'శ్రమ-నిర్మాణ కార్మికుల సాధికారత' అనే పరివర్తన వర్క్ షాపును ఎథోస్ ఫౌండేషన్‌కు చెందిన గీతా బాలకృష్ణన్ నేతృత్వంలో నిర్వహించింది.ఈ కార్యక్రమం ఆర్కిటెక్చర్ విద్యార్థులు, నిర్మాణ కార్మికుల మధ్య అర్థవంతమైన సమన్వయాన్ని పెంపొందించే వేదికగా పనిచేసింది. విద్యా అభ్యాసం, వాస్తవ ప్రపంచ నిర్మాణ సవాళ్ల మధ్య అంతరాన్ని తగ్గించింది. ముఖాముఖి, ప్రెజెంటేషన్లు, నిర్మాణ స్థల సందర్శనల ద్వారా, విద్యార్థులు, నిర్మాణ పరిశ్రమ యొక్క సంక్లిష్టతలను ప్రత్య క్షంగా తెలుసుకోవడమే గాక, పరస్పర అవగాహనను పెంపొందించి, సమగ్ర అభ్యాస వాతావరణాన్ని సృష్టించింది. నిర్మాణ కార్మికులతో నేరుగా పాల్గొనడానికి, వారి నైపుణ్యాలు, పోరాటాలు, వారు చేస్తున్న కృషిపై లోతైన అవగాహనను పొందే అవకాశం విద్యార్థులకు కల్పించారు. క్విజ్, బృంద ప్రదర్శన, అభిప్రాయ వెల్లడి వంటి కార్యక్రమాలు వారిని మరింత దగ్గర చేశాయి. నిర్మాణ విద్యకు సమగ్రమైన, సావాజికంగా బాధ్యతాయుతమైన విధానాన్ని ప్రోత్సహిం చడానికి విద్యా పాఠ్యాంశాల్లో ఇలాంటి వర్క్ షాప్ లను చేర్చాలని విద్యార్థులు అభిలాషించారు. ఈ ప్రభావవంతమైన కార్యశాలను అధ్యాపక సమన్వయకర్తలు అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ సౌపోర్ని పాల్, అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ అమిత్ భట్టాచార్య సమన్వయం చేశారు.

అమీన్‌పూర్ రోడ్డును పునర్ ప్రారంభించాలి

- సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో రాస్తారోకో.. గాంధీ విగ్రహానికి వినతి పత్రం



నవతెలంగాణ-అమీన్‌పూర్

బొంబాయి హైవే నుంచి చందానగర్ మీదుగా రెడ్డికాలనీ బంధం కొమ్ము నుంచి అమీన్‌పూర్ వెళ్లే ప్రధాన రహదారి పనులను వెంటనే పునర్ ప్రారంభం చేయాలని సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో సోమవారం రాస్తారోకో నిర్వహించి గాంధీ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పార్టీ సీనియర్ నాయకులు నర్సింహారెడ్డి, పాండురంగారెడ్డి, జిల్లా కమిటీ సభ్యురాలు లలిత మాట్లాడుతూ.. అమీన్పూర్ మున్సిపల్ కేంద్రం శరవేగంగా అభివృద్ధి అవుతున్న ప్రాంతమని.. వందల కాలనీలు నివాసముండే ఇక్కడ సాఫ్ట్వేర్ ఉద్యోగులు, ప్రభుత్వ, ప్రైవేటు, మధ్యతరగతి ఉద్యోగులు, కార్మికులు విద్యార్థులు, మహిళలు పెద్ద ఎత్తున నిత్యం ప్రయాణాలు సాగిస్తుంటారు. అలాంటి ప్రధాన రహదారిని పట్టించుకోకుండా నిర్లక్ష్యం చేయడం సరికాదన్నారు. గత నాలుగేండ్లుగా రోడ్డు పూర్తిగా ధ్వంసమై గుంతలమయంగా మారిందన్నారు. అయినప్పటికీ ఏ ఒక్కరూ పట్టించుకోవడం లేదన్నారు. ప్రజల నుంచి ముక్కు పిండి వేల రూపాయల పన్నులు కట్టించుకుంటున్న హెచ్ఎండిఏ, మున్సిపల్ అధికారులకు, ప్రభుత్వానికి, ప్రజా ప్రతినిధులకు ప్రజలను పట్టించుకోవాలనే చిత్తశుద్ధి లేదన్నారు. ఈ రోడ్డు వెంట వెళ్లే ప్రయాణికులు ప్రతీరోజు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని.. దుమ్ము, ధూళి వల్ల చుట్టుపక్కల నివాసముండే ప్రజలు అనారోగ్యాలకు గురవుతున్నారన్నారు. రోడ్డుకి ఇరు పక్కన అమీన్పూర్ లో ఉండే వందల మంది కాలనీవాసుల ఇబ్బందులను పట్టించుకోని.. రోడ్డు వెంటనే పునర్ ప్రారంభించాలని డిమాండ్ చేశారు. లేని యెడల ఇబ్బందుల గురవుతున్న కాలనీవాసులను, ప్రజలందరినీ సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో సమీకరించి పెద్దఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల నాయకులు జార్జ్, వీరస్వామి అనంతరావు, శ్రీనివాసరెడ్డి, మని రాజు,సునీత, విజయ్, కొండల్, బంగారు రాజు వివిధ కాలనీల ప్రజలు పాల్గొన్నారు.

చెక్కులు అందించిన కెజెఆర్ ఆనంద్ కృష్ణారెడ్డి, గుండ్ల మహేందర్ రెడ్డి



నవతెలంగాణ-ఐడీఏబొల్లారం

పరిశ్రమలో ఏండ్ల తరబడి పని చేస్తూ ప్రమాదవశాత్తు మృతి చెందిన ఓ కార్మికుడి కుటుంబానికి బొల్లారంలోని పలువురు నాయ కులు యాజమాన్యంతో చర్చలు జరిపి నష్టపరిహారం అందించారు. బొల్లారంలోని శ్రీ విలాస్ పరిశ్ర మలో సుమారు ఇరవై ఏండ్ల నుంచి పని చేస్తున్న హరినాథ్ రెడ్డి(54).. గత నెలలో విధులు నిర్వహిస్తూ అప స్మారక స్థితి లోకి వెళ్లాడు. వెంటనే ఆయన్ను నగరంలోని ఓ ఆసుపత్రిలో చికిత్స కోసం చేర్పించారు. చికిత్స పొందుతూ ఆయన మరణించారు. దాంతో ఆయన కుటుంబ సభ్యులు తమకు న్యాయం చేయాలని బొల్లారం నాయకులను ఆశ్రయించారు. బొల్లారం మున్సిపల్ బీజేపీటౌన్ ప్రెసిడెంట్ కెజెఆర్ ఆనంద్ కృష్ణారెడ్డి, జిన్నారం మాజీ జెడ్పీటీసీ కొలన్ బాల్‌రెడ్డి, గుండ్ల మహేందర్ రెడ్డిలు పరిశ్ర మ యాజమాన్యంతో చర్చలు జరిపారు. పరిశ్రమ యాజమాన్యం వైద్య ఖర్చులతో సహా మొత్తం రూ.22 లక్షలు చెల్లించేందుకు అంగీకరించింది. సోమవారం సాయంత్రం పరిశ్రమ యాజమాన్యంతో కలిసి కెజెఆర్ ఆనంద్ కృష్ణారెడ్డి, గుండ్ల మహేందర్ రెడ్డిలు మృ తుని కుటుంబానికి చెక్కులను అందజేశారు. తమ కుటు ంబానికి అండగా నిలిచిన కెజిఆర్ ఆనంద్ కృష్ణారెడ్డి, బాల్‌రెడ్డి, మహేందర్‌రెడ్డిలకు మృతుని కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

జాతరలో హోరాహోరా కుస్తీలు

- సందర్శించేందుకు తరలివచ్చిన జనం..
- విజేతగా నిలిచిన మహారాష్ట్ర మల్లయోధుడు



నవతెలంగాణ-న్యాల్‌కల్

మండలంలోని న్యాల్‌కల్ గ్రామ శివారులో గల హజ్రత్ పీర్ గైబ్ సాహెబ్ దర్గా ఉర్సు ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. అందులో భాగంగా మంగళవారం నిర్వహించిన కుస్తీ పోటీలు అందరిని ఆకర్షించాయి. ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు కొనసాగిన ఈ కుస్తీ పోటీలకు ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి తిలకించారు. తెలంగాణ, కర్ణాటక. మహారాష్ట్రాల నుంచి మల్లయోధులు వచ్చి పోటీల్లో పాల్గొన్నారు. 45 కుస్తీ పోటీల్లో మల్లయోధులు తలబడ్డారు. మహారాష్ట్రకు చెందిన లాతూర్ మల్లయోధులు కిషన్‌జాదవ్ ఫైనల్‌లో నెగ్గి విజేతగా నిలిచాడు. మొదటి బహుమతిగా వెండి కడియాన్ని ఉత్సవ కమిటీ కాంగ్రెస్ పార్టీ నాయకుల చేతుల మీదుగా అందజేశారు. కుస్తీ పోటీలో జహీరాబాద్ కాంగ్రెస్ పార్టీ నాయకులు శుక్లవర్ధన్ రెడ్డి రూ.30 వేల నగదు, మాజీ జెడ్పీటీసీ చంద్రప్ప రూ.5000 నగదును జాతరకు ప్రోత్సాకంగా అందజేశారు. అంతకుముందు దర్గా వద్ద అధికార కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు ప్రత్యేక ప్రార్థనలు చేసి చద్దర్‌ను సమర్పించారు. ఈ సందర్భంగా పలువురిని ఉత్సవ కమిటీ సభ్యులు శాలువాలతో సన్మానించారు. జాతరలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా.. హద్నూర్ పోలీసులు పటిష్ట భద్రత చర్యలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండలా ధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, సీనియర్ నాయకులు డీసీసీ ప్రధాన కార్యదర్శి భాస్కర్ రెడ్డి, సిద్ధి లింగయ్య స్వామి, తిరుపతి రెడ్డి, చంద్రప్ప, గౌసోద్దిన్, బద్రు స్వామి, రఫీయేద్దీన్, సురేష్, ఉర్సు కమిటీ సభ్యులు యూనుస్ ఖాన్, అబ్దుల్ వహాబ్ , సయ్యద్ అహ్మద్, దర్గా సేవకులు మక్సుద్ అలీ తదితరులు పాల్గొన్నారు.

జాతర ఏర్పాట్లను పరిశీలించిన డీఎస్పీ



నవతెలంగాణ-వట్‌పల్లి

వట్‌పల్లిలో శివరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని నిర్వహిస్తున్న జాతర ఏర్పాట్లను సంగారెడ్డి డీఎస్పీ సత్తయ్య గౌడ్ మంగళవారం పరిశీలించారు. అనంతరం స్టేషన్ను సందర్శించి రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతియేడు నిర్వహిస్తున్న వెంకట ఖాజా ఉర్సె షరీఫ్ ఉత్సవాలకు అంతర్రాష్ట్ర జిల్లాల నుంచి వచ్చే భక్తులకు ట్రస్ట్ ఆధ్వర్యంలో సౌకర్యాలను కల్పించేందుకు అన్ని ఏర్పాట్లను పూర్తి చేయడం జరుగుతుందన్నారు. జాతర ఉత్సవాలలో ఇలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీసులు ముందస్తుగా అలెర్ట్‌గా ఉండాలన్నారు. వీధుల్లో ఉన్న సిబ్బందికి సౌకర్యాలు కల్పించేందుకు ఫంక్షన్‌లను ఏర్పాటు చేయాలన్నారు. కేసుల విషయంలో ఎస్సై, రైటర్ పనితీరు మంచిగా ఉన్నదని అభినందించారు. ఆయన వెంట సీఐ అనిల్ కుమార్, ఎస్సై విటల్, వెంకటఖాజా తదితరులు ఉన్నారు.

ఎన్నికల కోసం అధికారులు సిద్ధంగా ఉండాలి



నవతెలంగాణ-జహీరాబాద్

గ్రామపంచాయతీ ఎన్నికలు ఎప్పుడు వచ్చినా.. వాటిని నిర్వహించేందుకు అధికారులు ఎల్లవేళలా సన్నద్ధంగా ఉండాలని ట్రెయినీ కలెక్టర్ మనోజ్ అన్నారు. స్థానిక డిగ్రీ కళాశాలలో డివిజన్ స్థాయి ఆర్వో మరియు ఏఆర్ఓల శిక్షణ కార్యక్రమాన్ని ఆర్డీవో, డీఎల్పి ఓల ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమా నికి ఆయన హాజరై.. ఎన్నికలకు సంబంధించిన పలు విషయాలపై సూచ నలు సలహాలు చేశారు. ఈ కార్యక్రమంలో డీఎల్పీఓ అమృత, ఎంపీడీ వోలు మహేందర్ రెడ్డి, రాజశేఖర్, మహేష్, సుధాకర్, షరీఫ్ ఎంపీవోలు పాల్గొన్నారు.

హామీలు అమలు చేయకుంటే రాళ్ల వర్షమే..



నవతెలంగాణ-కంది

హామీలు అమలు చేయకుంటే కాంగ్రెస్‌పై ప్రజలు రాళ్ల వర్షం కురిపిస్తారని ఎమ్మెల్యే చింత ప్రభాకర్ అన్నారు. మండలంలోని కంది, చీమ్నపూర్ గ్రామ శివారులోని కట్ట మైసమ్మ ఆలయ 5వ వార్షికోత్సవ వేడుకల్లో మంగళవారం ఆయన పాల్గొన్నారు. అనంతరం కింగ్స్ దాబాలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. అవగాహన లేని పాలనను కాంగ్రెస్ ప్రభుత్వం కొనసాగిసున్నదన్నారు. ప్రజలకు ఇచ్చిన గ్యారెంటీలు అమలు చెసిన తరువాతే స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్లాలన్నారు. ఇచ్చిన హామీలు అమలు చేయకుంటే కాంగ్రెస్ పాలనపై ప్రజలు రాళ్ల వర్షం కురుపిస్తారన్నారు. ఇచ్చిన హామీలు అమలు చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్ల, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలు అమలు చెసిన తరువాతే లోకల్ బాడీ ఎన్నికలకు వెళ్ళాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సీడీసీ చైర్మన్ కాసాల బుచ్చిరెడ్డి, మాజీ గ్రంధాలయ సంస్థ చైర్మెన్ నరహరి రెడ్డి, పార్టీ కంది మండలాధ్యక్షులు మధుసూదన్ రెడ్డి, కృష్ణ గౌడ్, ప్రభాకర్, మోహన్ రెడ్డి, మనోహర్ గౌడ్, తదుతరులు పాల్గొన్నారు.

బల్దియా స్టాండింగ్ మెంబర్‌కు కార్పొరేటర్ పుష్ప నామినేషన్



నవతెలంగాణ-రామచంద్రాపురం

బల్దియా స్టాండింగ్ కమిటీ మెంబర్‌కు రామచంద్రాపురం కార్పొరేటర్ పుష్ప నగేష్ మంగళవారం నామినేషన్ దాఖలు చేశారు. జీహెచ్ఎంసీ కార్యాలయంలో స్టాండింగ్ కమిటీ మెంబెర్ కోసం కాంగ్రెస్ పార్టీ తరపున రిటర్నింగ్ అధికారికి నామినేషన్ పత్రాలను అందజేశారు.

బాధిత కుటుంబాలకు మాజీ ఎమ్మెల్యే పరామర్శ



నవతెలంగాణ-కల్హేర్

మండలంలోని కృష్ణాపూర్ గ్రామానికి చెందిన చాకలి మల్లవ్వ మరియు గడ్డి మానెవ్వ ఇటీవల మరణించారు. ఈ విషయం తెలుసుకున్న నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహారెడ్డి భూపాల్ రెడ్డి మంగళవారం మృతుల ఇళ్లకు వెళ్లి.. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యాన్ని అందించారు. ఆయనతోపాటుఉ తాజా మాజీ జెడ్పీటీసీ నరసింహారెడ్డి, పార్టీ మండలాధ్యక్షులు రామ్‌సింగ్, గ్రామ పార్టీ అధ్యక్షులు రాములు నాయకులు, హనుమాన్లు, పిరయ్య శంకర్, మల్లేశం, భూపతి, రమేష్, నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

యువత చూపు.. రాజకీయాల వైపు

- స్థానిక సంస్థల ఎన్నికల్లో పోరుకు సై..
- త్వరలోనే నోటిఫికేషన్ రానుండడంతో.. మండలంలో



వేడెక్కిన రాజకీయం

నవతెలంగాణ-న్యాల్‌కల్

స్థానిక సంస్థల ఎన్నికలకు త్వరలోనే నోటిఫికేషన్ రానుండడంతో మండలంలో ఇప్పటికే రాజకీయం వేడెక్కింది. సర్పంచ్, ఎంపీటీసీ, జెడ్పీటీసీ స్థానాల కోసం జరిగే ఎన్నికల్లో ఎవరికి వారే తమ విజయాల కోసం వ్యూహాలు రచిస్తున్నారు. ఈ క్రమంలోనే ప్రజాక్షేత్రంలో ఉం టూ.. సేవా కార్యక్రమాలు చేపడుతున్నారు. కాగా ఈసారి మండల యువత బరిలో నిలవడానికి పెద్దఎత్తున ఆసక్తిగా ఉన్నట్టు తెలుస్తోంది.

ఓ పక్క అధికారులు ఎన్నికల నిర్వహణకు చర్యలు చేపట్టడం.. రేపు, మాపో నోటిఫికేషన్ రానుండడంతో గ్రామాల్లో ఇప్పటి నుంచే ఎన్నికల హడావిడి నెలకొన్నది. ఎక్కడ నలుగురు కూర్చున్న ఎన్నికల గురించి.. రిజర్వేషన్లపైనే చర్చ సాగుతోంది. హోటళ్ల, బస్టాండ్‌లు, చౌరస్తాలు ఇలా ప్రదేశం ఏదైనా.. చర్చ మాత్రం ఎన్నికలపైనే అనడంలో అతిశయోక్తి లేదు. అయితే తమ గ్రామంలో తమకు సంబం ధించిన రిజర్వేషన్ వస్తే.. తప్పకుండా బరిలో నిలవాలని యువత భావిస్తోన్నట్టు తెలుస్తోంది. ఆ దిశగానే గ్రూపులు ఏర్పాటు చేసుకుంటూ.. ఇప్పటినుంచే విజయానికి వ్యూహాలు రచిస్తున్నారు. చాలామంది నిత్యం ప్రజాక్షేత్రంలో ఉంటూ ఓటర్ల నాడీ పట్టుకోవ డానికి కుస్తీలు పడుతున్నారు. ఎలాగైనా ఈసారి యువ రాజకీయాన్ని తీసుకురావాలని ఉవ్విళ్లూరుతున్నారు. ఏది ఏమైనా ఈసారి రాజకీయంపై యువత ప్రభావం ఎక్కువగా ఉండనున్నది.

దళితుడిని పూజారీ చేశాడనే రంగరాజన్‌పై దాడి

- మతోన్మాదుల దాడిని ఖండించండి
- కేవీపీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు మానిక్



నవతెలంగాణ-సంగారెడ్డి

చిలుకూరి బాలాజీ ఆలయ ప్రధాన అర్చకుడు రంగరాజన్.. ఓ దళితుడిని పూజారిని చేసి తన భుజాలపై ఎత్తుకొని కుల వివక్ష ఉండకూడదని చాటి చెప్పినందుకు ఆయనపై మతోన్మాదులు మూకదాడికి పాల్పడ్డారని కేవీపీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అతిమేల మానిక్ మండిపడ్డారు. కుల వ్యవస్థను రక్షించడానికి రామ రాజ్య స్థాపన అనే మతోన్మాద సంస్థను స్థాపించిన వీర రాఘవరెడ్డి అనే మతోన్మాది రంగరాజన్‌పై, ఆయన ఇంటి పై దౌర్జన్యం చేయడమే కాకుండా పరుష పదజాలంతో దూషిస్తూ భౌతిక దాడి చేయడాన్ని కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కేవీపీఎస్) తీవ్రంగా ఖండిస్తున్నదన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తూర్పుగోదావరి జిల్లాకు చెందిన వీర రాఘవరెడ్డి అనే మతోన్మాది రామ రాజ్యం ముసుగులో శుక్రవారం రంగరాజన్ ఇంటిపై మూక దాడికి పాల్ప డ్డాడని ఈ ఘటనను ప్రజలు ప్రజాస్వామిక వాదులు తీవ్రంగా ఖండించా లన్నారు. రంగరాజన్ గతంలో ఓ దళితుడిని ఎత్తుకొని ఆధ్యాత్మిక గురువుగా తీర్చిదిద్ది అదే ఆలయంలో అర్చకుడిగా నియమించాడని గుర్తు చేశారు. కుల అసమానతలు ఉండకూడదని ఆయన ఆకాంక్షించారన్నారు. దళితుడిని ఆలయ నానికి రప్పించడమే కాకుండా ఎత్తుకొని తిరిగి అర్చకుడిగా మారుస్తావా అంటూ గతంలోనే వారు ఆగ్రహానికి గురయ్యారన్నారు. ప్రస్తుతం రామరాజ్య స్థాపనలో దేశం కోసం ధర్మం కోసం అని చెబుతూ దాడికి పాల్పడ్డారని ఆగ్రహం వ్యక్తం చేశారు. సుమారు 30 మంది యువకులను వీర రాఘవరెడ్డి చేరదీసి నెలకు పారి తోషకం కొంత ఇస్తూ ఒక ముఠాను పెంచి పోషిస్తున్నాడని.. ఆ ముఠా నిరంతరం భౌతిక దాడులకు పాల్పడుతున్నదన్నారు. రంగరాజన్ కుటుంబం పై దాడి చేస్తున్నప్పుడు తన కుమారుడు అడ్డురావడంతో తనపై కూడా దాడి పాల్పడ్డారన్నారు. రంగరాజన్ పై దాడికి పాల్పడ్డ ఏ ఒక్కరిని విడిచి పెట్టకుండా అరెస్టు చేసి కఠినం గాశిక్షించాలన్నారు. ఈ ఘటనపై రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర దర్యాప్తు జరిపించాలన్నారు.




బాలికలకు సైకిళ్ల పంపిణీ

నవతెలంగాణ-జోగిపేట

జోగిపేట ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో ఎస్బిఐ 20097 బ్రాంచ్ (పోస్ట్ ఆఫీస్) మేనేజర్ ఏ. నాగరాజు పదిమంది విద్యార్థులకు సైకిళ్లను అందజేశారు. మంగళవారం స్థానిక పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విద్యార్థులకు వాటిని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బ్యాంకు సేవా కార్యక్రమాల్లో భాగంగా విద్యార్థులకు సైకిళ్ల అందించినట్టు ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో అకౌంటెంట్ మహేశ్వరి, పాఠశాల స్టాఫ్ పాల్గొన్నారు.

రసాయన ఎరువులతో పర్యావరణ సమతుల్యానికి ముప్పే





- ఒకప్పటి పేదల ఆహారం.. నేటి ధనికుల ఆహారం
- చిరుధాన్యాలకు నెలవుగా జహీరాబాద్ ప్రాంతం

నవతెలంగాణ-ఝరాసంగం

వ్యవసాయంలో రసాయన ఎరువుల వాడకంతో పిచ్చుకలు, కప్పలు వంటి జీవులు చాలావరకు కనుమరుగవుతున్నాయని రిటైర్డ్, ప్రిన్సిపల్ సైంటిస్ట్ డాక్టర్ సోమ మర్ల తెలిపారు. మండల పరిధిలోని మచ్నూర్ గ్రామ శివారులో గల పచ్చ సాలె ఆవరణలో మంగళవారం 25వ పాత పంటల జాతర ముగింపు ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రిటైర్డ్, ప్రిన్సిపల్ సైంటిస్ట్, సోమ మర్ల, ప్రెసిడెంట్ ప్లాంట్ ప్రొటెక్షన్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా డాక్టర్ శరత్ బాబు, మాజీ శాసనమండలి సభ్యులు, తెలంగాణ వ్యవసాయ, రైతుల సంక్షేమ కమిషన్ మెంబర్ రాములు నాయక్ లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ముందుగా జీవవైవిధ్య పంటల సంరక్షణపై క్విజ్ పోటీలు నిర్వహించిన విద్యార్థులకు మొదటి, రెండవ, మూడవ బహుమతులను ముఖ్య అతిథులతో అందజేశారు. ఈ సందర్భంగా సోమ మర్ల మాట్లాడుతూ.. వ్యవసాయంలో రసాయన ఎరువుల వినియోగం మూలంగా వివిధ రకాల క్రిమి, కీటకాలే కాకుండా పర్యావరణ సమతుల్యం దెబ్బతింటున్నదన్నారు. గత 30 ఏండ్లుగా పశు వైద్యశాలలో డిష్లమేట్ అనే మందు పశువులకు వాడడంతో రాబందులు కనుమరుగయ్యాయన్నారు. జీవవైవిధ్యం కాపాడిన మొదటి గ్రామానికి ప్రతీయేడు తన భార్య పేరుపై పదివేల రూపాయల ను విరాళంగా అందజేస్తానని హామీ ఇచ్చారు. డాక్టర్ శరత్ మాట్లాడు తూ.. డీడీఎస్ మహిళలు మొదలుపెట్టిన విత్తనాల బ్యాంకు అప్పట్లో దేశంలో చాలా అరుదుగా ఉండేదని ప్రాంతీయ విత్తన రకాలను కాపాడటంలో వారి కృషి చాలా గొప్పదన్నారు. నేడు ఈ పంటలపై పెద్ద కంపెనీల దృష్టి పడిందని.. డీడీఎస్ కాపాడిన విత్తనాలను వారి చేతిలో పడకుండా రిజిస్టర్ చేయాల్సిన అవసరం ఉందన్నారు. కేంద్ర ప్రభుత్వం ఆధీనంలో ఉన్న పీపీఎఫ్ ఆర్ఐ గత 30 ఏండ్లుగా ఈ ప్రాంతంలో పండిస్తున్న 80 రకాల వచ్చే విధానాలను కాపాడటానికి విత్తనశక్తిగా ఏర్పాటు చేయాలని కేంద్ర ప్రభుత్వం చెప్పినట్లు పేర్కొన్నారు.30 రకాల వంగడాలను రిజిస్టర్ చేయించి జీనోమ్ టెస్ట్ చేయించడం జరిగిందని.. విత్తనాలకు ఒక బ్రాండ్ వచ్చేలా కృషి చేస్తున్నామన్నారు. రాములు నాయక్ మాట్లాడుతూ.. నేడు రాష్ట్రంలో రైతన్నలు వారి భూములకు సరిపడని పత్తి, సోయా, మక్కా లాంటి పంటలు వేసి అప్పుల పాలవు తున్న దుస్థితి ఉందని.. కానీ చిరు ధాన్యాల రైతులు ఆత్మహత్యలకు పాల్పడడం తాను ఎక్కడా వినలేదన్నారు. ప్రభుత్వం రైతుల పండించే రైతులకు 500 బోనస్ ఉన్నట్లు.. చిరుధా న్యాలు పండించే రైతులకు వేయి రూపాయల బోనస్ అందించాలని ముఖ్య మంత్రి దృష్టికి తీసుకువెళ్తానన్నారు.



ఒకప్పటి పేదల ఆహారం నేటి ధనికుల ఆహారం..

ఒకప్పటి పేదల ఆహారం.. నేడు ధనికుల ఆహారంగా మారిందని జహీరాబాద్ వ్యవసాయ డివిజనల్ అధికారి బిక్షపతి అన్నారు. ప్రస్తుతం మార్కెట్లో చిరుధాన్యాలైన జొన్నలు, రాగులు, సజ్జలకు చాలా డిమాండ్ పెరిగిందన్నారు. మన విత్తనం దాచుకొని.. రసాయన ఎరువుల అవసరం లేకుండా సాగు చేయాలని.. తద్వారా వాటికి మార్కెట్లో మంచి డిమాండ్ పెరుగుతుందన్నారు. చిరుధాన్యాలకు ప్రభుత్వం బోనస్ లాంటివి ఇచ్చి ప్రోత్సహిస్తే బాగుంటుందని ఆ దిశగా తన వంతు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో బీడీఎస్ డైరెక్టర్ దివ్య వెలుగురి, వైస్ చైర్మెన్ రుక్మిణి రావు, స్థానిక ఎస్ఐ నరేష్, డాక్టర్ సి. వరప్రసాద్, బి. హరివెంకట ప్రసాద్, తెలంగాణ వ్యవసాయ, రైతుల సంక్షేమ కమిషన్ మెంబర్లు భవాని రెడ్డి,గంగాధర్, డీడీఎం నాబార్డ్ కృష్ణతేజ, డీడీఎస్ మహిళలు తదితరులు పాల్గొన్నారు.

బాధ్యతగా ఎన్నికల విధులు నిర్వర్తించాలి

- జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు
- గ్రామపంచాయతీ ఎన్నికలపై రిటర్నింగ్ అధికారులకు సహాయ రిటర్నింగ్ అధికారులకు మొదటి విడత శిక్షణ



నవతెలంగాణ-సంగారెడ్డి

గ్రామపంచాయతీ ఎన్నికలను ఎన్నికల సంఘం నిబంధనల మేరకు చట్టబద్ధతతో కూడిన ఎన్నికల విధులను బాధ్యతగా నిర్వర్తించాల్సి ఉంటుందని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు అన్నారు. కలెక్టరేట్ ఆడిటోరియంలో మంగళవారం స్టేజ్1, స్టేజ్ 2 రిటర్నింగ్ అధికారులు, సహాయ రిటర్నింగ్ అధికారులకు, జిల్లా పంచాయతీ అధికారి సాయి బాబా ఆధ్వర్యంలో మొదటి విడత శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కలెక్టర్ వల్లూరు క్రాంతి, అదనపు కలెక్టర్ చంద్రశేఖర్‌లు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ఎన్నికల విధుల నిర్వహణలో ఎంత అనుభవం వున్నా శిక్షణ చాలా అవసరమన్నారు. నియమ నిబంధనలపై ఎన్నికల రిటర్నింగ్ అధికారులు, సహాయ రిటర్నింగ్ అధికారులు పూర్తిస్థాయి అవగాహన ఏర్పరచుకోవాలన్నారు. ఎన్నికల నిర్వహణలో ఎలాంటి



వివాదాలకు తప్పిదాలకు తావు లేకుండా నిబంధనలను తూచా తప్పకుండా పాటిస్తూ ఎన్నికల విధులను జాగ్రత్తగా నిర్వహించాలన్నారు. గ్రామపంచాయతీ ఎన్నికల నిర్వహణలో రిటర్నింగ్ అధికారులు క్రియాశీలక పాత్ర పోషించాల్సి ఉంటుందన్నారు. ఎన్నికల సంఘం ద్వారా అందించబడిన కరదీపిక (హ్యాండ్‌బుక్)ను చదువుకుని ఈ.సీ మార్గదర్శకాల మేరకు సజావుగా ఎన్నికలు జరిగేలా కృషి చేయాలని హితవు పలికారు. ఎలాంటి సందేహాలు ఉన్నా, అధికారు లను అడిగి నివృత్తి చేసుకోవాలన్నారు. సర్పంచ్, వార్డు సభ్యుల స్థానాల ఎన్నిక కోసం నామినేషన్లు స్వీకరించాల్సిన రోజు నుండి, నామినేషన్ల స్వీకరణ ఉపసంహరణ ప్రక్రియలను మార్గదర్శకాలకు అనుగుణంగా నిర్వహించాలన్నారు. గ్రామ పంచాయతీ ఎన్నికల్లో సర్పంచ్, వార్డు స్థానాల కోసం పోటీ చేసే అభ్యర్థులు ప్రత్యేకంగా కొత్త బ్యాంకు ఖాతాను తెరువాల్సి ఉంటుందని, ఈ ఖాతా ద్వారానే ఎన్నికల కార్య కలాపాలకు సంబంధించిన లావాదేవీలు జరుపాలని ఈ.సీ నిర్దేశించినందున నామినేషన్ పత్రాల కోసం వచ్చే అభ్యర్థులకు ఈ విషయాన్ని తెలియజేయాలన్నారు. ఈ శిక్షణా తరగతుల్లో జానకిరెడ్డి, ఈడిఎస్‌సి కార్పొరేషన్ రామాచారి, ఏపీడీ బాలరాజు, ఆర్ఓలు, సహాయ ఆర్ఓలు, ఎంపీడీఓలు, సంబంధిత ఎన్నికల అధికారులు పాల్గొన్నారు.

అంబేద్కర్ స్టేడియం అభివృద్ధి రూ.32 కోట్ల కేటాయించండి



నవతెలంగాణ-సంగారెడ్డి

సంగారెడ్డి బీఆర్ అంబేద్కర్ స్టేడియం అభివృద్ధి కోసం రూ.32 కోట్లు మంజూరు చేయించాలని తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డికి టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి, టీజీఐఐసీ చైర్మన్ నిర్మలా జగ్గారెడ్డి ప్రతిపాదనలు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గత 10 ఏండ్ల కాలంలో అంబేద్కర్ స్టేడియం అభివృద్ధి చేయలేక పోయామని.. తమ ప్రభుత్వం హయాంలో స్టేడియం అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. విద్యార్థులు, క్రీడాభిమానులు, ఉద్యోగస్తులకు ప్రజలకు అన్ని హంగులతో స్టేడియం అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు. ఇండోర్ స్టేడియంలో బాస్కెట్ బాల్ ,కబడ్డి,షటిల్, చెస్,హ్యాండ్ బాల్, వాలీబాల్, జిమ్, ఔట్ డోర్ లో సింథటిక్ 800 మీటర్స్ రన్నింగ్ ట్రాక్, ఫుట్‌బాల్,హాకీ, ఖో ఖో, బాక్స్ క్రికెట్ అన్ని క్రీడలను అభివృద్ధి చేయడానికి సుమారు రూ.32 కోట్లు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ గ్రంథాలయ చైర్మెన్ తోపాజి అనంత్ కిషన్, మార్కెటింగ్ కమిటీ చైర్మెన్ రామచందర్ నాయక్, కంది మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మోతి లాల్, యూత్ కాంగ్రెస్ నాయకులు కూన సంతోష్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ హయాంలో అభివృద్ధికి నోచుకోని కల్హేర్

- మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి విమర్శలు

నవతెలంగాణ-కల్హేర్



కాంగ్రెస్ ప్రభుత్వ హాయాంలో కల్హేర్ మండలం అభివృద్ధికి నోచుకోవడం లేదని నారాయణఖేడ్ మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్ రెడ్డి అన్నారు. మండల కేంద్రంలో మంగళవారం నిర్వహించిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. బీఆర్ఎస్ ప్రభుత్వంలో తాను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు మండలంలోని మాసాన్‌పల్లి నుంచి కల్హేర్ మీదుగా నల్లవాగు రోడ్డు, కల్హేర్ నుంచి పిట్లం రోడ్డు రాపర్తి నుంచి కల్హేర్ వరకు గల రోడ్లకు టెండర్లు పిలిచి పనులు సైతం ప్రారంభించామన్నారు. కానీ అంతలోనే ఎలక్షన్ కోడ్ రావడంతో కాంట్రాక్టర్లు పనులు చేయలేదన్నారు. ఎన్నికల తర్వాత అధికారం లోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వంలో..ఎమ్మెల్యే, ఎంపీలు కమిషన్ల కోసం కాంట్రాక్టర్లను ఇబ్బందుల గురిచే స్తున్నారని ఆరోపించారు. మండల కేంద్రంలో మంజూరైన జూనియర్ కాలేజ్ భవనాన్ని అను నిర్మాణపు పనులు తాను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు ప్రారంభిస్తే.. ప్రస్తుత కాంగ్రెస్ పార్టీ పాలకులు, అధికారులు అసంపూర్తిగా వదిలేశారన్నారు. కల్హేర్ మండల కేంద్రానికి 30 పడకల ఆసుపత్రిని మం జూరు చేయించి నూతన ఆసుపత్రి భవనాన్ని నిర్మించి ప్రజ లకు వైద్య సేవలను అందుబాటులో తీసుకొచ్చిన ఘనత బీఆంఎస్ ప్రభుత్వానికి తనదేనన్నారు. కానీ ఇప్పుడు ప్రస్తు తం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే వైద్యులను అందుబాటులో ఉంచలేక పోతున్నారన్నారు. వైద్యం అందగా మండల ప్రజలు ప్రైవేటు ఆసుపత్రులకు వెళ్లాల్సిన దుస్థితి ఏర్పడిం దన్నారు. ఇప్పటికైనా పాలకులు అధికారులు వెంటనే రోడ్డు మరి యు జూనియర్ కళాశాల భవన నిర్మాణాన్ని సంపూర్తిగా పన ఎలన్నీ పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ నర సింహారెడ్డి, పార్టీ మండలాధ్యక్షులు రామ్‌సింగ్, మాజీ మం డల కో ఆప్షన్ సభ్యులు గని,మాజీ సర్పంచ్లు బాలయ్య, గణపతి, మాజీ ఉపసర్పంచ్ సాయిలు, గ్రామ పార్టీ అధ్య క్షులు పండరి, ఉపాధ్యక్షులు ప్రభుగౌడ్, నాయకులు నరసిం హగౌడ్, లక్ష్మణ్‌నాయక్, శంకర్‌నాయక్, ప్రమోద్ గౌడ్, సాయిలు, వెంకట్‌నాయక్, బాబు,హరిసింగ్‌తదితరులు పాల్గొన్నారు.

వేసవిలో విద్యుత్ సమస్య రాకుండా ముందస్తు చర్యలు

- విద్యుత్ శాఖ డీఈ లక్ష్మణ్



నవతెలంగాణ-జహీరాబాద్

రానున్న వేసవిలో జహీరాబాద్ డివిజన్ పరిధిలో ఏ విధమైన విద్యుత్ సమస్యలు రాకుండా ముందస్తు ప్రణాళిక ప్రకారం చర్యలు చేపడుతున్నట్టు విద్యుత్‌శాఖ డీఈ లక్ష్మణ్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇప్పటికే తమ పరిధిలో 34 సబ్‌స్టేషన్లు ఉండగా.. అదనంగా జహీరాబాద్ పట్టణంలోని శాంతినగర్‌లో ఒకటి.. మండలంలోని గుడిపల్లి, గోపనపల్లిల్లో ఒక్కొక్క సబ్ స్టేషన్ లు మంజూరయ్యాయన్నారు. ఇవే కాకుండా జహీరాబాద్ పట్టణంలో అదనపు విద్యుత్ లైన్‌ను ఏర్పాటు చేసినట్టు చెప్పారు. వస్తాపూర్ సబ్ స్టేషన్‌కు కూడా మరో అదనపు నూతన లైన్‌ను రూ.26 లక్షలతో నిర్మాణ పనులు చేపడుతున్నట్టు తెలిపారు. కోహీర్ మండలంలోని బిలాల్పూర్ నుంచి సజ్జాపూర్‌కు రూ.30లక్షలతో ఒక ప్రత్యేకమైన లైన్, జహీరాబాద్ మండలంలోని పర్వతాపూర్ నుంచి చిన్న హైదరాబాద్ వరకు మరో ప్రత్యేక లైన్ నిర్మాణానికి రూ.80 లక్షలతో నిర్మాణ పనులు చేపడుతున్నామన్నారు. మల్చల్మ నుంచి గుడిగారిపల్లికి రూ.20 లక్షలతో అదనపులైన్ వేస్తున్నట్టు తెలిపారు. సదాశివపేట్ నుంచి వస్తున్న విద్యుత్ సరఫరాలో ఏమైనా అంతరాయం జరిగితే ఈ ప్రత్యేక లైన్ల ద్వారా అంతరాయం జరగకుండా సరఫరా చేస్తామన్నారు. ఈ పనులకు టెండర్లు పిలవడం జరిగిందని.. కొన్ని చోట్ల ఇప్పటికే పనులు ప్రారంభమయ్యాయన్నారు. విద్యుత్ సరఫరాకు సంబంధించి ఎక్కడైనా మరమ్మతులు చేపడుతున్నా.. శాఖ పరంగానే అక్కడ కావాల్సిన సామాగ్రిని సరఫరా చేస్తున్నట్టు చెప్పారు. డివిజన్ పరిధిలో ప్రతినెల రూ.4.50 కోట్ల విద్యుత్ బిల్లులు వస్తున్నాయన్నారు. బిల్లులు ఇచ్చిన నెల తర్వాత కన్స్యూమర్లు చెల్లిస్తున్నారన్నారు. ఎప్పటికప్పుడు బిల్లులు చెల్లించాలని విజ్ఞప్తి చేశారు. ఎండాకాలంలో ఎలాంటి అంతరాయం జరగకూడదన్న లక్ష్యంతో ముందస్తు ప్రణాళిక ప్రకారమే పనులు చేపట్టామని.. ప్రజలకు ఎక్కడైనా సమస్యలు వస్తే అధికారులకు తెలియజేయాలన్నారు. మరోపక్క ప్రస్తుతం ప్రభుత్వం విద్యుత్ శాఖలో ఖాళీగా ఉన్న కొన్ని పోస్టులను భర్తీ చేసిందన్నారు. కిందిస్థాయి సిబ్బందిని కూడా భర్తీ చేస్తే సేవలో ఏ విధమైన అంత రాయం ఉండదన్నారు. ఇందుకు సంబంధించి ప్రణాళికలను జిల్లా ఉన్నత అధికారులకు పంపించినట్లు తెలిపారు. డివిజన్ పరిధిలో ఎక్క డ కూడా లో వోల్టేజ్ సమస్య ఎక్కడా కూడా ఆసన్నం కాలేదన్నారు.

గృహప్రవేశ వేడుకలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే



నవతెలంగాణ-కల్హేర్

మండల కేంద్రమైన కల్హేర్ గ్రామానికి చెందిన రమేష్ సేటు నూతన గృహప్రవేశ వేడుక మంగళవారం ఘనంగా జరిగింది. ఈ వేడుకలో నారాయణఖేడ్ మాజీ ఎమ్మెల్యే మంహారెడ్డి భూపాల్ రెడ్డి పాల్గొని రమేష్ సేట్‌కు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ జడ్పీటీసీ నరసింహారెడ్డి, పార్టీ మండలాధ్యక్షులు రామ్ సింగ్, మాజీ మండల కో ఆప్షన్ సభ్యులు గని,మాజీ సర్పంచ్ గణపతి, మాజీ ఎంపీటీసీ శ్రీనివాస్‌గౌడ్, నాయకులు నరసింహ గౌడ్, లక్ష్మణ్ నాయక్, శంకర్ నాయక్, వెంకట్ నాయక్, బాబు తదితరులు పాల్గొన్నారు.



వీరభద్రేశ్వర స్వామి వార్షికోత్సవం

నవతెలంగాణ-నారాయణఖేడ్‌రూరల్

మున్సిపల్‌లోని మంగల్‌పేట్ కుమ్మరి గల్లీలో గల వీరభద్రేశ్వర స్వామి మందిరం వార్షికోత్సవం మంగళవారం ఘనంగా జరిగింది. ఈ వేడుకల్లో యువనేత సాగర్ షెట్కార్‌లో పాల్గొని వీరభద్రేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీసీ సెల్ అధ్యక్షులు సాయిలు పటేల్, శంకర్, సంతోష్ షెట్కార్, శ్రీను, సురేష్ షెట్, శ్రీశైలం, బసవ చేతన్,అనిల్ తదితరులు పాల్గొన్నారు.

నూతనంగా నిర్మిస్తున్న అంగన్వాడీ భవనం పరిశీలన

- శిశువు సంక్షేమ శాఖ జిల్లా అధికారి హైమావతి



నవతెలంగాణ-నిజాంపేట

మండల పరిధిలోని రజక్ పల్లి గ్రామ అంగన్వాడీ సెంటర్‌ను జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి హైమావతి మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..సంబంధిత రికార్డులు పరిశీలించి, పిల్లల ఎత్తులు బరువులు తెలుసుకోవడం జరిగిందన్నారు. గర్భిణీ బాలింతలకు గర్భస్థ సమయంలో తీసుకోవలసిన జాగ్రత్తల గురించి బాలింతలకు పోషకాహారం గురించి, పిల్లలకు పాలు పట్టే విధానం గురించి తెలపడం జరిగిందన్నారు. అలాగే నిర్మాణంలో ఉన్నటువంటి అంగన్వాడీ భవనం గురించి డీఈని వివరాలు అడిగి తెలుసుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో రామయంపేట ప్రాజెక్ట్ సీడీపీఓ స్వరూప, నిజాంపేట్ సెక్టర్ సూపర్వైజర్, ఐసీపీఎస్ సిబ్బంది మధుకర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అంతర్జాతీయ సదస్సులో పాల్గొన్న జిల్లా కలెక్టర్



నవతెలంగాణ-మెదక్

ఢిల్లీలో ఇంటర్నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ అడ్మినిస్ట్రేటివ్ సైన్సెస్ (ఐఐఎఎస్) భారత ప్రభుత్వ ఆధీనంలోని పరిపాలనా సంస్కరణల విభాగం సంయుక్తంగా నిర్వహించిన తదుపరి తరం పరిపాలనా సంస్కరణల సదస్సుకు కలెక్టర్ రాహుల్ రాజ్ ప్రత్యేక ఆహ్వానితునిగా మంగళవారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ సదస్సులో పాల్గొన్న దేశ విదేశ ప్రతినిధులతో తదుపరి తరం పరిపాలనపై, గత నాలుగు సంవత్సరాలలో మూడు జిల్లాల్లో కలెక్టర్‌గా పాలనా పరంగా గుడ్ గవర్నెన్స్‌లో తన అనుభవాలను పంచుకున్నారు. అలాగే ఇతర దేశాలలోని పరిపాలన సంస్కరణల గురించి తెలుసుకున్నారు. ఈ సమావేశంలో దేశ విధేశల పరిపాలన సంబంధిత ప్రతినిదులు హాజరయ్యారు.

తిరుమల స్వామి ఆలయ హుండీ లెక్కింపు



నవతెలంగాణ-నిజాంపేట

చల్మెడ గ్రామ శివారులో జరిగిన తిరుమల స్వామి రథసప్తమి పురస్కరించుకొని ఆలయం వద్ద మూడు రోజులు జాతర వేడుకలు జరిగాయి. అందులో భాగంగానే ఆలయ హుండీ లెక్కింపుగా రూ.70 వేల 545 లు వచ్చినట్లు ఆలయ పాలకమండలి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మెన్ అక్కపల్లి రాం రెడ్డి, సభ్యులు రాంచంద్రం, తుమ్మల రమేష్, రాజయ్య ఆలయ అర్చకులు వెంకట రాం మోహన్ శర్మ, ఆర్ఐ ప్రీతి, ఆలయ ఈఓ రవి కుమార్, గ్రామస్థులు తదితరులు ఉన్నారు.

వ్యాపారి రమేష్ మృతి చెందడం చాలా బాధాకరం



నవతెలంగాణ-మెదక్

మండలంలో వ్యాపారి సాయిదీప్ రమేష్ మంగళవారం మృతి చెందాడు. ఈ విషయం తెలుసుకున్న మెదక్ జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షురాలు మాజీ ఎమ్మెల్యే యం.పద్మదేవేందర్ రెడ్డి రమేష్ పార్థివదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులకు మనో ధైర్యాన్ని తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..రమేష్ మృతి చెందడం చాలా బాధాకరమని, రమేష్ అంచలంచెలుగా ఎదుగుతూ , మానవత్వానికి మారుపేరుగా నిలిచారన్నారు. తన చిరునవ్వుతో ఎంతోమందిని ఆప్యాయంగా పలకరిస్తూ ఆదర్శంగా నిలిచారని చెప్పారు. ఈ కార్యక్రమంలో మెదక్ మాజీ మున్సిపల్ చైర్మెన్ మల్లికార్జున్ గౌడ్, తాజా మాజీ జడ్పీ ఉపాధ్యక్షురాలు యం.లావణ్య రెడ్డి, పట్టణ పార్టీ కన్వీనర్ తాజా మాజీ కౌన్సిలర్ మామిళ్ళ ఆంజనేయులు, తాజా మాజీ కౌన్సిలర్ ఆర్కే. శ్రీనివాస్, మాజీ రైతుబంధు అధ్యక్షులు సోములు, నాయకులు లింగ రెడ్డి, శంకర్, దత్తు తదితరులు ఉన్నారు.

మండల ఎంపీటీసీ ఓటర్ల జాబితా వెల్లడించిన ఎంపీడీఓ

నవతెలంగాణ-నార్సింగి



మండల వ్యాప్తంగా ఐదు ఎంపీటీసీ స్థానాల్లో మొత్తం 13,504 మంది ఓటర్లు ఉన్నారని అందులో 6467 మంది పురుషులు, 7037 మంది మహిళా ఓటర్లు ఉన్నారని ఎంపీడీవో ఆనంద్ తెలిపారు. ఓటర్ల వివరాలను ఆనంద్ గ్రామాల వారీగా వెల్లడిస్తూ నార్సింగి 1వ ఎంపీటీసీ స్థానానికి 2883 ఓటర్లు ఉండగా, 2వ స్థానానికి 2909, శేరిపల్లి 1744, నర్సంపల్లి 2543, జప్తి శివునూరు 3425 ఓటర్లు ఎంపీటీసీ ఎన్నికలకు ఉన్నారని వివరించారు. ఎంపీటీసీ ఓట్లకు సంబంధించి 13వ తేదీన అన్ని రాజకీయ పార్టీలతో సమావేశం ఉంటుందని ఎంపీడీఓ ఆనంద్ తెలిపారు.

హనుమాన్ దేవాలయ 12వ వార్షికోత్సవం

- ఘనంగా హెూమం బోనాలు



నవతెలంగాణ-వెల్దుర్తి

మండల పరిధి చర్లపల్లి గ్రామంలో హనుమాన్ దేవాలయం 12వ వార్షికోత్సవం సందర్భంగా గ్రామస్తులు మంగళవారం ఘనంగా హెూమం నిర్వహించారు. సాయంకాల సమయంలో బోనాలు అంగరంగ వైభవంగా సమర్పించారు. ప్రజలు హెూమంలో కూర్చొని ప్రత్యేక మొక్కులు తీర్చుకున్నారు. నల్ల పోచమ్మకు మహిళలు తదితరులు దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అతిథులకు శాలువలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ అశోక్ రెడ్డి, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

ఘనంగా రేణుక ఎల్లమ్మ కళ్యాణ మహెూత్సవం

నవతెలంగాణ-నిజాంపేట

మండల పరిధిలోని చల్మెడ గ్రామంలోని రేణుక ఎల్లమ్మ కళ్యాణ మహెూత్సవాన్ని గౌడ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మంగళవారం ఆలయ వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం గౌడ సంఘం సభ్యులు మాట్లాడుతూ.. రేణుక కళ్యాణ మహెూత్సవం ద్వితీయ వార్షికోత్సవం ఘనంగా నిర్వహిస్తున్నామన్నారు. కోరిన కోరికలు తీర్చే రేణుక ఎల్లమ్మ దీవెనలు ఎల్లవేళలా అందరిపై చూపాలని కోరుకున్నామన్నారు. గుడి అభివృద్ధికి అనేకమంది దాతలు సహాయ సహకారాలు అందించారన్నారు. కంటారెడ్డి తిరుపతిరెడ్డి పల్లె జితేందర్ గౌడ్, చెప్పేట ముత్యం రెడ్డి, నరసింహారెడ్డి, నంద్యాల బాల్రెడ్డి, తుమ్మల నాగరాజు, ఆలయ అభివృద్ధికి సహకారాలు అందించారన్నారు. ఈ కార్యక్రమంలో నాలం కిస్టా గౌడ్, జూపల్లి ఎల్లా గౌడ్, సిహెచ్ లక్ష్మీనారాయణ గౌడ్, బురాని తిరుమల్ గౌడ్, తిరుమల స్వామి ఆలయ కమిటీ డైరెక్టర్ ఎల్లా గౌడ్, గౌడ సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



బీసీలకు చట్టబద్ధమైన రిజర్వేషన్‌లను కల్పించాలి

- బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కొట్టాల యాదగిరి ముదిరాజ్

నవతెలంగాణ-మనోహరాబాద్ :కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లోనే బీసీ డిక్లరేషన్‌లో భాగంగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్‌లను కల్పిస్తామని హామీ ఇచ్చిన సీఎం రేవంత్‌రెడ్డి డిక్లరేషన్ ప్రకారం రిజర్వేషన్‌ను కల్పించి స్థానిక సంస్థల ఎన్నికలకు వెల్లాలని లేదంటే బీసీలంతా ఏకమై ఎక్కడికక్కడ అడ్డుకుంటామని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు బీసీ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షులు కొట్టాల యాదగిరి ముదిరాజ్ డిమాండ్ చేశారు. మంగళవారం మండలంలోని జీడిపల్లి గ్రామంలో పార్టీ రాష్ట్ర నాయకులు ర్యాకల శేఖర్‌గౌడ్‌తో కలిసి ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశాన్ని ఆయన మాట్లాడారు. రిజర్వేషన్‌లను కల్పించిన తరువాతే స్థానిక సంస్థల ఎన్నికలకు వెల్లాలని లదంటే కాంగ్రెస్ పార్టీని బూస్థాపితం చేస్తామని హెచ్చరించారు. మాకు చట్టబద్ద మైన రిజర్వేషన్ ద్వార హక్కు కావాలని పేర్కొన్నారు. బీసీ లంతా ఐక్యమై రిజర్వేషన్‌ల కోసం ఉద్యమిస్తున్నారని దానికి బీఆర్ఎస్ అధినేత కేసీఆర్, కేటీఆర్, కవితలు కలిసి వస్తున్నా రని దానికి బీసీలంతా హర్షిస్తున్నట్టు తెలిపారు. బీసీలకు రిజర్వేషన్ కల్పించాలంటే రాజ్యాంగ సవరణ చేయాలని అంటున్నారని హామీ ఇచ్చే ముందు తెలియదా అని మాకు చట్టబద్ధమైన రిజర్వేషన్ కావాలని తెలిపారు. బీసీలంతా ఐక్యంగా ఉన్నారని కాంగ్రెస్ పార్టీకి తగిన బుద్ధి చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారని పేర్కొన్నారు. బీఆర్ఎస్ పార్టీ సారథ్యంలో ఖచ్చితంగా బీసీ ఉద్యమాన్ని తీసుకువస్తుందని బీసీ లకు రిజర్వేషన్ వచ్చేంత వరకు కూడా కొట్లాడి తీసు కోవడానికి బీసీ సామాజిక వర్గమంతా సిద్ధంగా ఉందని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీకి నిజంగా బీసీలపై చిత్త శుద్ధి ఉంటే బీసీలకు వెంటనే చట్టబద్ధమైన రిజర్వేషన్‌ను ఇవ్వాల ని ఆయన డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకు లు దాసరి నరేష్ ముదిరాజ్, నాయకులు పంజా భిక్షపతి, వెంకటేష్, మాజీ సర్పంచ్ నాగభూషణం, బండారు భిక్షపతి, మహెందం గౌడ్, శ్రీనివాస్‌గౌడ్, రతన్‌లాల్, నాయిని నందుగౌడ్, వీరేష్‌గౌడ్, కుంటరాజు, లక్ష్మన్‌యాదవ్ పాల్గొన్నారు.



నవీన్ గుప్తకు విద్యార్థుల ఘన సన్మానం

- మోడల్ స్కూల్‌గా చేసినందుకు కృతజ్ఞతలు

నవతెలంగాణ-శివ్వంపేట

మండల కేంద్రమైన శివ్వంపేట ప్రాథమిక పాఠశాల సరియైన వసతులు లేక, మరమ్మత్తులకు నోచుకోక కళావీహినంగా ఉన్న పాఠశాల సముదాయాన్ని ఉపాధ్యాయుల విన్నపం మేరకు, విద్యార్థుల తల్లిదండ్రులు కోరిక మేరకు తన స్వంతంగా రూ.10 లక్షల ఖర్చు చేసి ఒక మోడల్ స్కూల్‌గా తీర్చిదిద్దినందుకు దాత, మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు పులిమామిడి నవీన్ గుప్త అన్నారు. మంగళవారం పాఠశాల విద్యార్థులు కృతజ్ఞతలతో శాలువాలు పూలమాలలు వేసి ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా దాత, నవీన్ గుప్త మాట్లాడుతూ..విద్యార్థుల భవిష్యత్‌కు పాఠశాల విద్యనే ఒక పునాది అని, పాఠశాలలో మెరుగైన వసతులుంటే ఆహ్లాదకర వాతావరణంలో విద్యార్థులు చక్కగా చదువుకుంటారని ఆలోచించి స్వంతంగా రూ.10 లక్షలతో పాఠశాల సముదాయాన్ని అన్ని వసతులతో కార్పొరేట్ పాఠశాల భవనం వలే సుందరీకరించడం జరిగినదని అన్నారు. అందంగా తీర్చిదిద్దిన పాఠశాలలో కష్టపడి, ఇష్టంగా చదివి భవిష్యత్‌లో ఉన్నత శిఖరాలను అందుకుని శివ్వంపేట పేరును రాష్ట్ర స్థాయిలో నిలబెట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు వారాల గణేష్, బిస్కుంద అంజయ్య, వంజరి గౌరీశంకర్, కములయ్యగారి వెంకటేష్, ఆచారి, మాజీ కో ఆప్షన్ మెంబర్ దావుద్, ఇసుగారి శ్రీనివాస్, దేవనబోయిన కృష్ణ, ప్రభులింగం గౌడ్, మైనార్టీ నాయకులు షేక్ అలీ తదితరులు పాల్గొన్నారు.



విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే తప్పకుండా చర్యలు

- సీడీపీఓ హేమభార్గవి

నవతెలంగాణ-శివ్వంపేట

అంగన్వాడీ కేంద్రాల్లో అంగన్వాడీ టీచర్లు, ఆయాలు ఎవరైనా విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే మాత్రం తప్పకుండ చర్యలు తప్పవని ఐసీడీఎస్ నర్సాపూర్ సెక్టార్ సీడీపీఓ హేమభార్గవి హెచ్చరించారు. మండంలోని పిల్లుట్ల, బిక్యతండా, గోమారం, నవాబ్ పేట అంగన్వాడీ కేంద్రాలను ఐసీడీఎస్ సూపర్ వైజర్లు సంతోష, వసుమతితో కలిసి మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సీడీపీఓ మాట్లాడుతూ..అంగన్వాడీ కేంద్రానికి వచ్చే గర్భిణీలు, బాలింతలు, చిన్నారులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని ఆదేశించారు. ఆరోగ్యలక్ష్మీ భోజనాన్ని తల్లులు, అంగన్వాడీ చిన్నారులు సద్వినియోగం చేసుకొని పౌష్టికాహర సమస్యలు లేకుండా ఉండాలన్నారు. అంగన్వాడీ కేంద్రానికి వచ్చే తల్లుల పట్ల మర్యాదగా, ప్రేమతో పలకరించి భోజనాన్ని అందించి ఆరోగ్య సమస్యలను అడిగి తెలుసుకోవాలన్నారు. అంగన్వాడీ విద్యార్థులకు ప్రీ స్కూల్ విద్యా కార్యక్రమాలను తప్పనిసరిగా నేర్పించాలని ఆదేశిం చారు. కేంద్రాల్లో ఏవైనా సమస్యలు ఉంటే తమ ద్రుష్టికి తీసుకురావాలని ఆమె సూచించారు. అంగన్వాడీ టీచర్లు సమయపాలన పాటించకుంటే శాఖ పరమైన చర్యలు తీసుకుంటామని ఆమె హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు, ఆయాలు పాల్గొన్నారు.



మండుటెండలో మత్తడి పారుతోంది

- యాసంగి పంటలకు కొదవలేదు

నవతెలంగాణ-వెల్దుర్తి

మండుటెండలో మత్తడి పోస్తూ హల్దీ ప్రాజెక్టు గలగల పారుతుంది. యాసంగి పంటలకు కొదువ లేదని రైతుల ఆనందం వ్యక్తం చేస్తున్నారు. మంగళవారం ఉమ్మడి మాసాయిపేట్, వెల్దుర్తి మండలాల్లోని హల్దీ ప్రాజెక్టుతో పాటు హల్దీ వాగుపై నిర్మించిన చెక్ డ్యాములు నిండు కుండను తలపిస్తున్నాయి. దీంతో గొలుసు కట్టు చెరువులో కూడా నీరు చేరుతుంది. మాసాపేట మండల పరిధి హకీంపేట్, గోపాలకృష్ణపురం, కొప్పులపల్లి, వెల్దుర్తి మండలం పరిధి హస్తాల్పూర్, పెద్దాపూర్, నెల్లూరు, సేరిల వెల్దుర్తి పరిసరాల ప్రాంతాల రైతులకు సాగు తాగునీటికి కొదవ లేదని రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. పంటలు ఎండిపోతాయేమో అనే దిగులుతో ఉన్న రైతులు గత వారం రోజుల క్రితం కాలేశ్వరం ప్రాజెక్టు నుంచి నీటిని విడుదల చేయడం మాసాయిపేట్ వెల్దుర్తి మండలాల్లోని చెక్ డ్యాములు నిండుకొని ఉండడం ఆనందదాయకమన్నారు.



ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్, బీజేపీ లోపాయికారి ఒప్పందం

నవతెలంగాణ-నార్సింగి



పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్, బీజేపీ కుమ్మక్కై, బీఆర్ఎస్ నుంచి అభ్యర్థిని నిలపెట్టకుండా ఆ పార్టీలు లోపాయి కారి ఒప్పందం చేసుకొన్నాయని కాంగ్రెస్ మండల నాయకుడు అంచనూరి రాజేష్ ఆరోపించారు. మండల కేంద్రంలో మంగళవారం కాంగ్రెస్ నాయకులతో పాటు ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. కరీంనగర్, నిజామాబాద్, ఆదిలాబాద్, మెదక్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిని నిలబెట్టకుండా లోపాయికారీ ఒప్పందంతో బీజేపీ విజయానికి కాంగ్రెస్ ఓటమికి సహకరిస్తుందన్నారు. ఈ విషయాన్ని గ్రాడ్యుయేట్ ఓటర్లు గమనించాలని విజ్ఞప్తి చేశారు. గతంలో పది ఏండ్ల పాలనలో ఉన్న బీఆర్ఎస్ గ్రాడ్యుయేట్, నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించలేదని, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన కొద్ది కాలంలోనే ఎన్నో ఉద్యోగాలు ఇచ్చిందని, డీఎస్సీ నిర్వహించిందన్నారు. రానున్న ఎమ్మెల్సీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నరేందర్ రెడ్డిని, భారీ మెజారిటీతో గెలిపించాలని కాంగ్రెస్ పార్టీ, మండల నాయకత్వం తరపున గ్రాడ్యుయేట్ ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల యూత్ అధ్యక్షుడు బాచి స్వామి, ఎస్సీ సెల్ అధ్యక్షుడు శంకర్ నాయక్, ఫిషెర్మెన్ అధ్యక్షుడు సుధాకర్, కిసాన్ సెల్ అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, ఎంఎస్ఎస్ఓ నాయకుడు చందూ యాదవ్ పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరానికి అపూర్వ స్పందన

నవతెలంగాణ-నార్సింగి



మండలంలోని శేరిపల్లి గ్రామంలో కాంగ్రెస్ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు గోవర్ధన్ ఆధ్వర్యంలో ఆర్‌వీఎమ్ ఆస్పత్రి వారి సౌజన్యంతో మంగళవారం ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. వైద్య శిబిరంలో కాళ్ల నొప్పులు, బ్లడ్ ప్రెషర్ లాంటి వివిధ రకాల పరీక్షలు నిర్వహించి, అవసరమైన మందులను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వైద్యురాలు అపూర్వ మాట్లాడుతూ..ఆర్‌వీఎమ్ హాస్పిటల్, లక్ష్మక్కపల్లి వారి సౌజన్యంతో పేదలకు వైద్యం అందాలనే ఉద్దేశంతో ఉచితంగా అల్ట్రా సౌండ్, స్కానింగ్, ఎక్రే లాంటి పరీక్షలు నిర్వహించి అవసరం ఉన్నవారికి ఉచితంగా ఆపరేషన్లు కూడా చేయడం జరుగుతుందన్నారు. ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు జంగర్ల గోవర్ధన్ మాట్లాడుతూ.. మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు ఆదేశాల మేరకు మండలంలోని అన్ని గ్రామాల్లో ఆర్‌వీఎమ్ హాస్పిటల్ వారి సహకారంతో వైద్య శిబిరాలు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. మండలంలోని అన్ని గ్రామాల్లో వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి అందరికీ ఉచితంగా పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌లు చెప్యాల మల్లేశం, తాళ్ల కృష్ణ గౌడ్, మాజీ వార్డు సభ్యులు నర్సింలు గౌడ్, మ్యాకల శ్రీనివాస్, వైద్యులు అపూర్వ, పవన్, ప్రత్యూష, మార్కెటింగ్ మేనేజర్ లక్ష్మణ్, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ గణేష్ రెడ్డి, పవన్, నర్సులు రేఖ, అఖిల, కావ్య గ్రామస్తులు పాల్గొన్నారు.

భరోసా సెంటర్‌ను సందర్శించిన ఐపీఎస్ బృందం



నవతెలంగాణ-మెదక్ : మెదక్ భరోసా సెంటర్‌ను, బెంగళూరు సిటీ పోలీస్ ఐపీఎస్ అధికారి బృందం ఐపీఎస్ బృందం క్షమా మిశ్రా, ఐపీఎస్, డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్, బెంగళూరు సిటీ, తన బృంద సభ్యులు మంగళవారం సౌమ్యఎస్ ఈశ్వరి, సుశ్మాలతో కలిసి భరోసా సెంటర్, మెదక్ ను అవగాహన పరిశోధన పర్యటనలో భాగంగా సందర్శించారు. ఈ బృందానికి మెదక్ అదనపు ఎస్పీ మహేందర్, డీఎస్పీ శ్రీధర్, భరోసా పీఎంయూ రెంజి తోడుగా ఉన్నారు. భరోసా సెంటర్‌లో కేంద్రం కార్యకలాపాలు, బాధితుల సహాయక వ్యవస్థ, న్యాయపరమైన చర్యలు గురించి వివరంగా అధ్యయనం చేశారు. భరోసా సెంటర్‌లో, లీగల్ అడ్వైజర్ అడ్వకేట్ శ్వేత, కోఆర్డినేటర్ సౌమ్య అధికారుల బృందానికి విస్తృతమైన సమీక్ష ప్రజెంటేషన్ అందించారు. ఇందులో స్త్రీలపై లైంగిక అఘాయిత్య కేసులు, బాలల పరిరక్షణ చర్యలు, న్యాయ సహాయ సేవలు వంటి అంశాలను వివరించారు. అదనంగా, బృందం కేసు రికార్డులు, విధానపరమైన పత్రాలను పరిశీలించి, భరోసా కేంద్రం బాధితుల పునరావాసం న్యాయ సాధనంలో పోషిస్తున్న కీలక పాత్రను సమగ్రంగా అర్థం చేసుకుంది. అనంతరం, అధికారులు భరోసా సెంటర్ సమర్థవంతమైన నిర్వహణ, బాధిత కేంద్రిత సేవలు, విభాగాల మధ్య సమన్వయాన్ని ప్రశంసించారు. భరోసా బాధితులకు సమగ్ర మద్దతు అందించే ఆదర్శ మోడల్‌గా నిలుస్తుందన్నారు. వీరి పర్యటన భరోసా సెంటర్ మహిళలు పిల్లల భద్రత, న్యాయం, సాధికారత పట్ల చూపుతున్న నిబద్ధతను మరింత బలపరిచిందన్నారు.

మాభూమి మాకు కావాలి : బీడీ కార్మికులు

- పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసిన నస్కల్ బీడీ కార్మికులు
- న్యాయం చేయాలని వేడుకోలు

నవతెలంగాణ-నిజాంపేట

మండల పరిధిలోని నస్కల్ గ్రామానికి చెందిన గందె నాగభూషణం దగ్గర గ్రామానికి చెందిన బీడీ కార్మికులు1991లో సర్వేనెంబర్ 842, 843లో 6 ఎకరాల భూమిని ఖరీదుకు కొనుగోలు చేశారు. అట్టి భూమిలో కొందరు ఇండ్లు కట్టుకొని జీవిస్తున్నారు. ఇంకొందరు ఇండ్లు అమ్ముకొని ఖాళీ స్థలాన్ని మాత్రం అమ్మ లేదంటూ పోలీ సులను ఆశ్రయించి వారికి వినతిపత్రాన్ని అందజేశారు. గ్రామానికి చెందిన నలుగురు వ్యక్తులు 6 ఎకరాల భూమిని రిజిస్ట్రేషన్ చేయించుకున్నారని మా స్థలాన్ని మాకు ఇవ్వ మంటే ఇవ్వడం లేదని ఆరోపించారు. ఆ స్థలము దగ్గరికి వెళ్ళగానే మహిళలు అని చూడకుండా బూతు మాటలు తిడుతూ కొట్టడానికి వస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఒక్కొక్కరికి కనీసం రెండు గుంటల ప్లాటు వస్తదని అట్టి ప్లాటును ఇవ్వమంటే ఇష్టం వచ్చిన రీతిలో దుర్భాషలాడుతున్నారని మహిళలు పేర్కొన్నారు. అధికారులు స్పందించి వెంటనే మా భూమిని మాకు ఇప్పించాలని లేనియెడల ఉద్యమం తీవ్రతరం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో గుమ్ముల సుశీల, నేరేడు పోసవ్వ, సిద్ధవ్వ, రోషన్బి, మెట్టు శంకరవ్వ, కొండయ్య గారి బుచ్చవ్వ, పాల్గొన్నారు.



రంగరాజన్‌పై జరిగిన దాడిని ప్రతి వ్యక్తి ఖండించాలి

- రైతు సంఘం మెదక్ జిల్లా కార్యదర్శి బొంత బాగయ్య

నవతెలంగాణ-టేక్మాల్



చిలుకూరు బాలాజీ ప్రధాన అర్చకులు రంగరాజన్‌పై జరిగిన దాడిని ప్రతి వ్యక్తి ఖండించాలని రైతు సంఘం మెదక్ జిల్లా కార్యదర్శి బొంత బాగయ్య అన్నాడు. రంగరాజన్ మీద రామ రాజ్యం అనే సంఘానికి కోపం ఎందుకంటే రంగరాజన్ తన భుజాల మీద ఆదిత్య పరశ్రీ అనే దళిత సోదరున్ని ఆలయంలోకి తీసుకొని వెళ్ళాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దళిత సోదరున్ని ఆలయంలోకి తీసుకొని వెళ్లేది ఒక పండగలా చేశాడు. కానీ నరనరాన్న అగ్రకుల అహంకారాన్ని నింపుకొన్న కొన్ని హిందూ సంఘాలకు ఇది రుచించలేదు పైగా రంగరాజన్ తన మతాన్ని ఎంతలా ప్రేమిస్తారో పరమత సహనాన్ని అంతే పాటిస్తారు. ఇది ఆది నుంచి కొన్ని సంఘాలకు జీర్ణం కాక ఆయనను కొందరు బహిరం గంగానే విమర్శలు చేస్తూ తమ పైత్యాన్ని సమయం వచ్చినప్పుడల్లా ఇలా దాడులకు తెగబడి తమ ద్వేషాన్ని బయటపెట్టుకున్నారు. కాబట్టి రంగరాజన్‌పై దాడిని అందరూ ఖండించాలి. తెలంగాణ ప్రజల మధ్యలో వైషమ్యాలను రెచ్చగొట్టే సంస్థలపై అప్రమత్తంగా వుండాలి. ప్రశాంత వాతవరణాన్ని కాపాడుకుందా మన్నారు.

బగలాముఖీ శక్తిపీఠంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు

- శక్తిపీఠంలో నేడు మహామంత్ర హావనము

నవతెలంగాణ-శివ్వంపేట

దేశంలోనే మొదటిసారిగా, ప్రపంచంలోనే ఎక్కడ లేని విధంగా తెలుగు రాష్ట్రాల్లో ప్రప్రథమంగా నిర్మితమైన, అత్యంత శక్తిపీఠాలలో ఒకటైన శివ్వంపేట శ్రీబగలాముఖీ శక్తిపీఠంలో బగలాముఖీ అమ్మవారికి అత్యంత ప్రీతిపాత్రమైన మంగళవారం ఉదయం అమ్మవారికి మహాపూజలతో పాటు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారి ఉపాసకులు, బ్రహ్మర్షి శాస్త్రుల వెంకటేశ్వర శర్మ ఆధ్వర్యంలో శక్తిపీఠం ప్రధాన అర్చకులు కమలేష్ పండిట్ అమ్మవారిని పీతవర్ణ పుష్పాలు, పీతవర్ణ వస్త్రాలతో విశేషంగా అలంకరించి, అమ్మవారికి మహాపూజలతో పా టు రుద్రయామల బగలా అష్టోత్తర నామార్చనలతో ప్రత్యేక పూజలు నిర్వ హించి, అమ్మవారికి ప్రీతిపాత్రమైన పసుపుతో అర్చన (హరిద్రార్చన) నిర్వ హించడమే కాకుండా అభిషేకం, మంగళహారతి, మంత్రపుష్పం కార్య క్రమాలను అత్యంత వైభవంగా నిర్వహించి, వివిధ రకాల ఫలాలతో నైవేద్యం సమర్పించారు. మహిళా భక్తులు అమ్మవారికి ఓడి బియ్యం సమర్పించి మొక్కులు చెల్లించు కున్నారు. అమ్మవారి భక్తులు కొడకంచి అశోక్ గౌడ్ దంపతు లు పులిహెూర ప్రసాదం అందజేశారు. ఈ కార్యక్రమంలో బగలాముఖీ ట్రస్ట్ సభ్యులు శాస్త్రుల పురుషోత్తం శర్మ, ట్రస్ట్ అధికార సభ్యులు సూర్యకుమార్ గౌడ్, గంగపుత్ర సంఘం అధ్యక్షులు కాముని నగేష్, నాయి బ్రాహ్మణ సంఘం మండల అధ్యక్షులు ఉప్పల ప్రకాష్, కొంతాన్ పల్లి సత్యనారాయణ గౌడ్, రాజీపేట కిషన్, ఆనంద్, దేవనబోయిన శంకర్, పాల్గొన్నారు.



తహశీల్దారు కార్యాలయాన్ని తనిఖీ చేసిన జిల్లా అడిషనల్ కలెక్టర్



నవతెలంగాణ-నంగునూరు

నంగునూరు తహశీల్దారు కార్యాలయాన్ని మంగళవారం జిల్లా అడిషనల్ కలెక్టర్ అబ్దుల్ హమీద్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. మండలంలో ఎలాంటి సమస్యలు ఎక్కువగా ఉన్నాయని తహసీల్దార్‌ను అడిగి తెలుసుకున్నారు. భూ సమస్యలపైన కార్యాలయానికి వచ్చే రైతులు, మండల ప్రజల సమస్యలు పరిష్కరించడంలో కార్యాలయ సిబ్బంది త్వరితగతిన పూర్తిచేయాలని ఆదేశించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు అన్ని పనులను పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ జి. సరిత, సీనియర్ అసిస్టెంట్ ప్రవీణ్ కుమార్, రెవెన్యూ ఇన్స్పెక్టర్‌లు లింగం, జయసూర్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నేడు బ్యాంకింగ్ రంగంలో ఉద్యోగాలకు ఇంటర్వ్యూలు



నవతెలంగాణ-సిద్దిపేట

స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఈ నెల 12న తెలంగాణ స్కిల్ అండ్ నాలెడ్జి సెంటర్ ఆధ్వర్యంలో వివిధ బ్యాంకింగ్ రంగంలో ఉద్యోగలకు ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నారని, నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోవాలని ప్రిన్సిపాల్ డా.జి. సునీత తెలిపారు. మంగళవారం ఆమె మాట్లాడుతూ.. హెచ్డిఎఫ్సి, యాక్సిస్, ముత్తూట్ ఫైనాన్స్ కంపెనీల్లో ఉద్యోగాలకు ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ ఉద్యోగానికి ఏదైనా డిగ్రీ 50 శాతం మార్కులతో, 30 ఏండ్ల లోపు వయస్సు ఉన్నవారు అర్హులని, ఇందులో ఎంపికైన వారికి రూ.18వేలకు పైగా జీతం ఉంటుందని తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు తమ సర్టిఫికెట్లతో, ఆధార్, పాన్ కార్డులతో ఈనెల 12ను ఉదయం 10గంటలకు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఓల్డ్ కాన్ఫరెన్స్ హాల్ నందు హాజరుకావాలని, మరిన్ని వివరాలకు 8106764653 నంబర్ కు సంప్రదించాలని సూచించారు.

బాధిత కుటుంబానికి అండగా నిలిచిన పూర్వ విద్యార్థులు



నవతెలంగాణ-మిరుదొడ్డి

అనారోగ్యంతో మృతి చెందిన బాధిత కుటుంబానికి అండగా నిలిచారు పూర్వ విద్యార్థులు. సిద్దిపేట జిల్లా మిరుదొడ్డి మండలం ధర్మారం గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో కాంట్రాక్ట్ పద్ధతిలో సుమారు 35 ఏండ్లు అటెండర్‌గా సేవలు అందించిన బాలకృష్ణయ్య తన స్వగ్రామైన మోతేలో అనారోగ్యంతో మృతిచెందాడు. ధర్మారం పాఠశాలలో 2005లో ఏడో తరగతి చదివిన సుమారు 25 మంది విద్యార్థులు కలిసి బాధిత కుటుంబానికి అండగా నిలిచి, ఆర్థిక సాయం అందజేశారు. బాలకృష్ణయ్య చేసిన సేవలను గుర్తు చేసుకోవడంతో పాటు ఆయన మృతి పట్ల నివాళులు అర్పించారు. అధైర్య పడవద్దని మృతుడి భార్యను ఓదార్చి, తామంతా అండగా ఉంటామని భరోసా కల్పించారు.

ప్రజా సంక్షేమంను పట్టించుకోని కాంగ్రెస్ ప్రభుత్వం



నవతెలంగాణ-మద్దూరు

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రజా సంక్షేమంను పట్టించుకోవడంలేదని బీఆర్ఎస్ మద్దూరు మండల అధ్యక్షుడు మేక సంతోష్ కుమా ర్, క్లస్టర్ ఇన్చార్జి ముస్యాల బాల్ నరసయ్యలు అన్నారు. ఈ సందర్భంగా మండలంలోని రేబర్తి, గ్రామంలో స్థానిక సంస్థల ఎన్నికలపై కార్యకర్తలతో సన్నాహక సమావేశాన్ని నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ స్థానిక సంస్థ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇన్చార్జీలు పచ్చిమట్ల మానస, మంచాల కొండయ్య, గ్రామ శాఖ అధ్యక్షుడు లింగారెడ్డి, నాయకులు బాల్ రెడ్డి, భూపతి, బెల్లపు యాదయ్య గవ్వల గణేష్, శ్రీనివాస్, భూపతి రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

పుస్తె మట్టెల పంపిణీ



నవతెలంగాణ-సిద్దిపేట

అలయన్స్, స్నేహ క్లబ్ గౌరవ అధ్యక్షులు పోకల సూర్యనారాయణ ఆధ్వర్యంలో సభ్యులు చోల్లెటి నాగభూషణం దంపతుల సహకారంతో నిరుపేద అమ్మాయి కళ్యాణి పెళ్లి నిమిత్తము పుస్తె, మట్టెలు,పెళ్లి సారే, పసుపు, కుంకుమ, గాజులు ,బియ్యము, అందించినట్లు ఇంటర్నేషనల్ కమిటీ చైర్మెన్ ఆత్మ రాములు తెలిపారు. ఈ కార్యక్రమంలో గవర్నర్ బాలచంద్రము, వైస్ గవర్నర్ సోమశివకుమార్, డైమండ్ క్లబ్ అధ్యక్షులు కాచం చంద్రమౌళి, తదితరులు పాల్గొన్నారు.

అర్చకులపై దాడి అమానుషం



నవతెలంగాణ-గజ్వేల్

అర్చకులపై దాడి అమానుషమని గజ్వేల్ చెందిన అర్చకులు దేశపతి శంకర్ శర్మ, చాలా నంద బాల శర్మ అన్నారు. మంగళవారం చిలుకూరి బాలాజీ ఆల య అర్చకులు రంగరాజన్ పై జరిగిన దాడిని తెలుసుకొని ఆయనను పరామర్శించారు. సందర్భంగా వారు మాట్లాడు తూ..అర్చకులపై దాడి చేసిన వారిని గుర్తించి కఠినంగా శిక్షించాలని ఇలాంటి సంఘటన పునావృత్తం కాకుండా ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టాలని విజ్ఞప్తి చేశారు. అర్చకులుపై దాడి చేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. పరామర్శించిన వారిలో అర్చకులు సాయి కృష్ణ, నందగిరి శ్యాం ప్రసాద్, రఘు, మురళీమోహన్, కృష్ణమూర్తి, రవీంద్రరావు, విశ్వేశ్వరరావు తదితరులు ఉన్నారు.

సేవాలాల్ జయంతిని విజయవంతం చేయండి



నవతెలంగాణ-శివ్వంపేట: గిరిజనుల ఆరాధ్య దైవం సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతిని విజయవంతం చేయాలని మంగళవారం బీఆర్ఎస్ ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు రవి నాయక్ విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా రవి మాట్లాడు తూ.. గత 6 ఏండ్ల నుంచి సేవాలాల్ జయంతి వేడుకలను మండల కేంద్రంలో ఘనంగా నిర్వహిస్తున్నామని, ఈఏడాది మరింత వైభవంగా నిర్వహించేందుకు అన్నిరకాల ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. సేవాలాల్ జయంతి రోజున ప్రతి గిరిజన తండాల్లో జయంతిని జరిపిన తర్వాత తప్పకుండ శివ్వంపేటకు వచ్చి శివ్వంపేటలో భారీగా జరిగే సేవాలాల్ జయంతి వేడుకలలో తప్పకుండ పాల్గొనా లని గిరిజన నాయకులకు విజ్ఞప్తి చేశారు. సేవాలాల్ జయంతి వేడుకలకు ఎమ్మె ల్యే సునీతా రెడ్డి, ఎంపీ రఘునందన్ రావు, జిల్లా గ్రంథాలయ చైర్మెన్ సుహాసిని రెడ్డితో పాటు అన్ని రాజకీయ పార్టీల నాయకులు, ప్రజాప్రతినిధులు హాజర వుతారని, కార్యక్రమాన్ని గిరిజనులంతా విజయవంతం చేయాలని సూచించారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేత

నవతెలంగాణ-నిజాంపేట: మండల పరిధిలోని నార్లపూర్ గ్రామానికి చెంది న పులిగారి కృష్ణ రెడ్డికి రూ.21వేలు, నీలం మల్లే శంకి రూ.10,500 లు, సీఎంఆర్ఎఫ్ చెక్కులను గ్రామ తాజా మాజీ సర్పంచ్ అమరసేనారెడ్డి, నాగరాజు, రవి, కిషన్, బాలయ్య, స్వామి, ప్రవీణ్, శ్రీనివాస్, రాజిరెడ్డి, నరసింహారెడ్డి, సన్నీ, భాస్కర్ అందజేశారు. బచ్చు రాజు పల్లి గ్రామానికి చెందిన రమావత్ పెంటికి రూ.15 వేల చెక్కును మండల యువజన నాయకులు రమావత్ వినోద్ నాయక్, ఎంఎస్ఎస్ఓ నాయకులు శ్రీనివాస్ నాయక్, సీనియర్ నాయకులు సూదం మల్లేశం, శ్రీకాంత్, స్వామి, అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



జోరుగా బెల్టు షాపులు.. పల్లెల్లో చిచ్చు



పచ్చని పల్లెల్లో బెల్ట్ షాపులు చిచ్చు పెడుతున్నాయి. విచ్చల విడిగా బెల్టుషాపులు పుట్టగొడుగుల్లా వెలుస్తుండడంతో మద్యానికి బానిసలైన పేద, మధ్యతరగతి ప్రజలు ఆర్థికంగా చితికి పోతున్నారు. తరచూ గొడవలతో వారి కుటుంబాలు విచ్ఛిన్నమై రోడ్డున పడుతున్నాయి. మరీ ముఖ్యంగా.. యువత మద్యానికి బానిసై తమ బంగారు భవిష్యత్తును నాశనం చేసుకుంటోంది. కొంతమంది యువత మద్యం తాగి వాహనాలు నడుపుతూ రోడ్డు ప్రమాదాల పాలవు తున్న ఘటనలు రోజురోజుకు పెరుగు తున్నాయి. ఇంత జరుగుతున్నా ఈ "ఇల్లీగల్ దందా"పై అధికారులు కొరడా ఝుళిపించడం లేదు.

- మద్యానికి బానిసవుతున్న యువత
- మామూళ్ల మత్తులో ఆఫీసర్లు.!
- ఇల్లీగల్ దందాపై కొరడా ఝుళిపించేనా..?

నవతెలంగాణ-దుబ్బాక

సిద్దిపేట జిల్లా దుబ్బాక మండలంలోని పలు గ్రామాల్లో ఎలాంటి ప్రభుత్వ అనుమతులు, లైసెన్సులు, టాక్స్‌లు చెల్లించకుండానే విచ్చలవిడిగా బెల్టుషాపులు వెలుస్తున్నా. సంబంధిత శాఖల అధికారులు పట్టించుకోవడం లేదని, ఆ శాఖల ఆఫీసర్లు మామూళ్ల మత్తుల్లో ఉంటున్నారన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. బెల్టు షాపులు నిర్వహించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆఫీసర్లు చెప్తున్నప్పటికీ ఆచరణలో మాత్రం ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు. గ్రామాల్లో సంబంధిత అధికారుల కనుసన్నల్లోనే ఈ బెల్టు షాపులు పుట్ట గొడుగుల్లా వెలుస్తున్నాయని, వైన్స్ షాప్‌ల కంటే ఈ బెల్ట్ షాపుల్లోనే మద్యం విక్రయాలు అధికంగా ఉంటున్నాయని పలువురు ఆరోపిస్తున్నారు.

కంట్రోల్ లేదు.. ఎంకరేజే..

దుబ్బాక నియోజకవర్గంలోని ఆయా తండాలు, గ్రామాల్లో మద్యాన్ని విచ్చలవిడిగా అధిక ధరలకు విక్రయిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. దుబ్బాక మండల కేంద్రంలో 3 వైన్ షాపులు, రెండు బార్ అండ్ రెస్టారెంట్లు ఉంటే మండల వ్యాప్తంగా 100 వరకు బెల్టు షాపులు నడుస్తున్నట్లు సమాచారం. దుబ్బాక మండల పరిధిలోని పలు గ్రామాల్లో మాత్రం సగటున గ్రామానికి 4 నుంచి 5 బెల్టుషాపులున్నాయి. బెల్ట్ షాపుల్లో ఒక్కో మద్యం సీసాపై రూ.20 నుంచి రూ.30 అదనంగా తీసుకుంటూ సొమ్ము చేసుకుంటున్నారు. అయితే ఈ అక్రమ దందాను కంట్రోల్ చేయాల్సిన ఆఫీసర్లే వారిని ఎంకరేజ్ చేస్తున్నారన్న విమర్శలున్నాయి. ఈ విషయంలో ఎక్సైజ్ అధికారుల కనుసన్నల్లోనే ఈ బెల్ట్ దందా సాఫీగా జరుగుతుందని పలువురు గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. జిల్లా ఉన్నతాధికారులు స్పందించి బెల్ట్ షాపులపై కఠిన చర్యలు తీసుకోవాలని పలు గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

సమాజంలో మూఢనమ్మకాలను నమ్మవద్దు

- పోలీస్ కళాబృందం "కనువిప్పు" కార్యక్రమం
- ఎస్ఐ చంద్రమోహన్



నవతెలంగాణ-జగదేవపూర్

సమాజంలో మూఢనమ్మకాలను నమ్మవద్దని జగదేవపూర్ ఎస్ఐ చంద్ర మోహన్ అన్నారు. మండల పరిధిలోని తిగుల్ నర్సాపూర్ గ్రామంలో గల కొండపోచమ్మ ఆలయం సమీపంలో కనువిప్పు కార్యక్రమం సోమవారం రాత్రి నిర్వహిం చారు. ఈ సందర్భంగా జగదేవపూర్ ఎస్ఐ చంద్ర మోహన్ మాట్లాడుతూ దేవునికి దర్శనానికి వచ్చే భక్తులు జాగ్రత్తగా ఉండాలి. చైన్ స్నాచింగ్, పిక్ ప్యాకెటింగ్ జరిగే అవకాశం ఉంటుంది, గుర్తుతెలి యని వ్యక్తుల మాటలు నమ్మవద్దు. జాతరలో దొంగలు ఉంటారు జాగ్రత్తగా ఉండాలని సూచించా రు. ప్రశాంతంగా అమ్మవారిని దర్శించుకుని గమ్యస్థానాలకు చేరుకోవాలని తెలిపారు. సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని, జాతరకు వచ్చి పోయే భక్తులు ఎలాంటి రోడ్డు ప్రమాదం జరగ కుండా జాగ్రత్తగా వెళ్లాలని సూచించారు. మద్యం సేవించి వాహనాలు నడపవద్దని తెలిపారు. రోడ్డు నిబంధనలు ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ వాహనాలు నడిపి క్షేమంగా గమ్యస్థానాలకు చేరుకోవాలని సూచించారు. సైబర్ నేరం జరిగితే టోల్ ఫ్రీ నెంబర్ 1930 కాల్ చేసి ఫిర్యాదు చేయాలని సూచించారు. గ్రామంలో పోలీస్ స్టేషన్ పరిధిలో గ్రామాలలో ఎవరైనా గంజాయి, అక్రమంగా కలిగి ఉన్నా, ఇతరులకు అమ్ముతున్నట్లు సమాచారం ఉంటే వెంటనే డయల్ 100, లేదా సిద్దిపేట పోలీస్ కంట్రోల్ రూమ్ నెంబర్ 8712667100 సమాచారం అందించాలని సూచించారు. సమాచారం అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచుతామని మరియు నగదు పారితోషికం ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. మంత్రాలు తంత్రాలు మూఢనమ్మకాలు, రోడ్డు ప్రమాదాలు, గంజాయి ఇతర మత్తు పదార్థాల వల్ల కలిగే అనర్థాలు, మంత్రాలు తంత్రాలు మూఢనమ్మకాలు సామాజిక రుక్మతల గురించి సిద్దిపేట పోలీస్ కళాబృందం వివరించారు. కళా బృందం సభ్యులు బాలు, రాజు, తిరుమల, తెలంగాణ సాంస్కృతిక సారథి బృందం సభ్యులు శ్యాంసుందర్, కనకయ్య, హరిప్రసాద్, ప్రకాష్, బిక్షపతి, నాటకం పాటల రూపంలో ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో స్థానిక తజమాజి సర్పంచ్ రాజితరమేష్, బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు కంచర్ల స్వామి, వివిధ ప్రదేశాల నుంచి వచ్చిన భక్తులు గ్రామ ప్రజలు యువతి యువకులు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

సీసీ కెమెరాల ఆవశ్యకతపై చైతన్య పర్చాలి


- పోలీస్ సిబ్బందికి సీఐ శ్రీను సూచన
- మండలంలో పైలెట్ ప్రాజెక్టుగా సీసీ కెమెరాల ఏర్పాటు



నవతెలంగాణ-బెజ్జంకి

సీసీ కెమెరాల అవశ్యకతపై ప్రభుత్వ, ప్రయివేటు ఉద్యోగులు, విద్యావంతులు, వాణిజ్య దుకాణాల యాజమానులను చైతన్యపర్చి సీసీ కెమెరాల ఏర్పాటుచేయాలని సీఐ శ్రీను పోలీస్ సిబ్బందికి సూచించారు. మంగళవారం పోలీస్ స్టేషన్ యందు సీఐ శ్రీను సిబ్బందితో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. మండలం కేంద్రంతో పాటు అయా గ్రామాల్లో సీసీ కెమెరాలను ఏర్పాటు చేయించాలని సూచించారు. సీఐ పరిధిలోని మండలాల్లో పైలెట్ ప్రాజెక్టుగా మండలాన్ని ఎంపిక చేశామని ఈ నెల చివరి వరకు పూర్తి స్థాయిలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి వినియోగంలోకి తీసుకువచ్చేల సిబ్బంది కృషి చేయాలని తెలిపారు. ఎస్ఐ క్రిష్టారెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న హరీశ్ రావు



నవతెలంగాణ-నంగునూరు

మండలంలోని కోనాయిపల్లి గ్రామంలో భక్తి శ్రద్ధలతో పద్మావతి గోదా సమేత వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించారు. మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్ రావు ముఖ్య అతిథిగా హాజరై స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలయ వార్షికోత్సవ మహోత్సవంలో పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు. కేసీఆర్ కు ఇష్టమైన ఆలయం కోనాయిపల్లి వెంకటేశ్వర స్వామి ఆలయం, తెలంగాణ ఉద్యమాన్ని ఈ ఆలయం నుంచే ప్రారంభించి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించారన్నారు. కేసీఆర్ ఏ ముఖ్య కార్యక్రమాన్ని అయినా ఈ దేవాలయం నుండి ప్రారంభిస్తారని, రూ.3 కోట్ల 60 లక్షలతో దేవాలయాన్ని అభివృద్ధి చేశారని గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్రానికి పూర్వ వైభవం వచ్చే విధంగా చూడాలని వెంకటేశ్వర స్వామిని కోరడం జరిగిందని పేర్కొన్నారు. రాష్ట్రంలోని అన్ని దేవాలయాలను కేసీఆర్ అభివృద్ధిపరిచారని, సిద్దిపేట జిల్లాలో రూ.75 కోట్లతో అనేక దేవాలయాలను అభివృద్ధి చేశారని చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ జాప శ్రీకాంత్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మెన్ ఎడ్ల సోమిరెడ్డి, సొసైటి చైర్మెన్ కోల రమేశ్ గౌడ్, సీనియర్ నాయకులు గుండు భూపేష్, దువ్వల మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

ఎస్ఎఫ్ఐ జిల్లా 6వ మహాసభలను జయప్రదం చేయాలి



నవతెలంగాణ-సిద్దిపేట

భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) సిద్దిపేట జిల్లా 6వ మహాసభలు ఈనెల 21న సిద్దిపేటలో జరగనున్నాయని, విద్యార్థులు విజయవంతం చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆముదాల రంజిత్ రెడ్డి, దాసరి ప్రశాంత్‌లు కోరారు. మంగళవారం ఎస్ఎఫ్ఐ కార్యాలయంలో మహాసభల కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..పట్టణంలో జరగబోయే ఎస్ఎఫ్ఐ సిద్దిపేట జిల్లా 6వ మహాసభలను జయప్రదం చేయాలని, 21న సిద్దిపేట పట్టణం లో భారీ బహిరంగ సభ ఉంటుందని దానికి విద్యార్థులు అందరూ పాల్గొనాలని కోరారు. ఈ మహాసభలో విద్యారంగంలో జరుగుతున్న మార్పులు, విద్యారంగ సమస్యల పైన చర్చించి, భవిష్యత్ కర్తవ్యాలను మహాసభలో తీసుకోబోతున్నామని తెలిపారు. సిద్దిపేట జిల్లా వ్యాప్తంగా విద్యారంగ సమస్యలు పెరుకు పోతున్నాయని, నూతనం గా ఏర్పడిన ప్రభుత్వం విద్యారంగ సమస్యలు పట్టించుకోవడంలో విఫలం చెందిందని, గడిచిన సంవత్సరం కాలంలో విద్యాశాఖ మంత్రిని నియమించుకోకపోవడం సిగ్గు చేటని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు కొండం సంజు కుమార్, జిల్లా కమిటీ సభ్యులు కొన్నేరు ప్రవీణ్, బత్తుల అభిషేక్ భాను, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రశాంతతకు నెలవు మర్పడగ క్షేత్రం



నవతెలంగాణ-కొండపాక

మండల పరిధిలోని మర్పడగ గ్రామంలోని శ్రీ మల్లికార్జున క్షేత్రం పవిత్రతకు, ప్రశాంతతకు నెలవుగా భావిస్తోందని టీజీఐఐసీ చైర్ పర్సన్ తూర్పు నిర్మలా జగ్గారెడ్డి అన్నారు. సోమవారం రాత్రి కొండపాక మండలం మర్పడగ గ్రామంలోని శ్రీ విజయదుర్గా సమేత సంతాన మల్లికార్జున స్వామి క్షేత్రంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మాట్లాడుతూ.. క్షేత్రం ఆవరణలో అడుగిడగానే ఒక అలౌకిక అనుభూతికి లోనయ్యానని అన్నారు. విజయదుర్గామాత, సంతాన మల్లికార్జున స్వామి అనుగ్రహంతో రాష్ట్ర ప్రజలు సుఖశాంతులతో వర్ధిల్లాలని మొక్కుకున్నానని తెలిపారు. ఆలయ అర్చకులు కృష్ణ కిషోర్ పాండె నిర్మలతో ప్రత్యేక పూజలు చేయించారు. అనంతరం అమ్మవారి శేషవస్త్రాలతో ఆమెను సత్కరించారు. కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా రుద్రారంకు చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు లక్ష్మి నరసింహా రెడ్డి క్షేత్ర నిర్వహణా కమిటీ సభ్యులు మర్యాల రవీందర్ చిటుకుల నరసింహా రెడ్డి తదితరులు పాల్గొన్నారు

రేణుక ఎల్లమ్మ జమదగ్ని కళ్యాణ మహోత్సవంలో చెరుకు



నవతెలంగాణ-రాయపోల్

మండలంలోని రామారం గ్రామంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో ప్రథమ వార్షికోత్సవం సందర్భంగా రేణుక ఎల్లమ్మ జమదగ్ని కళ్యాణ మహోత్సవంలో కాంగ్రెస్ దుబ్బాక నియోజకవర్గ ఇంచార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి మంగళవారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా రేణుక ఎల్లమ్మ దేవాలయంలో మొక్కులు చెల్లించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తుల ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ..రామారావు గౌడ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించే ఈ మహోత్సవంలో పాల్గొనడం సంతోషకరంగా ఉందని ఆ ఎల్లమ్మ తల్లి దయతో రామారం ప్రజలు సంతోషంగా ఉండాలన్నారు. గత జనవరి 26 తేదీన రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన నాలుగు పథకాలు రాయపోల్ మండలం రామారం గ్రామంలోనే ప్రారంభించుకోవడం జరిగిందన్నారు. ప్రభుత్వం అందించే ఇందిరమ్మ ఇల్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా, నూతన రేషన్ కార్డులు గ్రామ ప్రజలందరికీ అందించడం జరుగుతుందన్నారు. అలాగే కొండపోచమ్మ ప్రాజెక్టు కాలువల ద్వారా రైతంగం పండించే యాసంగి పంటల కోసం నీటిని విడుదల చేయడంజరిగిందని రైతులందరూ బంగారు పంటలు పండించుకోవాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర ప్రజల అభివృద్ధి సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో రాయపోలు మండల అధ్యక్షులు తప్పటి సుధాకర్, దౌల్తాబాద్ మండల అధ్యక్షులు పడాల రాములు, దౌల్తాబాద్ ఉపాధ్యక్షులు మిద్దెల స్వామి, నాయకులు దుర్గాప్రసాద్, కిష్టారెడ్డి, ఇప్ప మల్లేశం, గౌడ సంఘం అధ్యక్షులు శంకర్ గౌడ్, మహేష్ యాదవ్, గోపాల్, నర్సింలు, గౌడ సంఘం సభ్యులు, కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికలు ఎప్పుడు వచ్చినా బీఆర్ఎస్ గెలుపు ఖాయం



నవతెలంగాణ-గజ్వేల్

స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడు వచ్చిన బీఆర్ఎస్ విజయం సాధిస్తుందని గజ్వేల్ మండలం సమన్వయ కమిటీ సభ్యులు, మాజీ సర్పంచ్ మద్దూరు శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ అమలు చేయడం లేదని కేసీఆర్ నాయకత్వంలో గ్రామాల్లో పార్టీ బలోపేతం అవుతుందని అన్నారు. ఎన్నికలు ఎప్పుడు వచ్చినా తమ పార్టీ విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తంచేశారు. కేసీఆర్ ప్రభుత్వంలో ప్రజా సంక్షేమానికి పెద్దపీట వేసామని గజ్వేల్ నియోజకవర్గంలో ప్రజలకు అనేక సంక్షేమ పథకాలు అందించినట్లు తెలిపారు. నియోజక వర్గంలో రెండు మున్సిపాలిటీలు, 175 గ్రామపంచాయతీలో తమ పార్టీ మెజార్టీ స్థానాలను గెలుచుకుంటుందని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం రుణమాఫీ, రైతు భరోసా పూర్తి స్థాయిలో రైతులకు ఇవ్వకుండా మోసం చేస్తుందని ఈ విషయాన్ని ప్రజలకు రైతులకు వివరిస్తా మన్నారు ఈ విలేకరుల సమావేశంలో పార్టీ సీనియర్ నాయకులు దయాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

తపాస్‌పల్లి రిజర్వాయర్ నీటితో చెరువులను నింపాలి



నవతెలంగాణ-కొండపాక

దేవాదుల ఎత్తిపోతల తపాస్‌పల్లి రిజర్వాయర్ నుంచి కొండపాక మండలం మర్పడగ చెరువును నింపాలని ఆ గ్రామ రైతులు కోరారు. మంగళవారం పలువురు రైతులు జిల్లా కలెక్టర్ కార్యాల యంలో వినతిపత్రం అందజేశారు. ఇంతకు ముందు కాలువల ద్వారా చెరువులను నింపారని కానీ ఈ ఏడాది కాలువల ద్వారా నీటిని నింపడం లేదన్నారు. ఈ సంవత్సరం వర్షాలు సరిగా పడనందున నీటి ఎద్దడి ఏర్పడిందని దాంతో వేసిన పంటలన్నీ ఎండిపోయే దశకు చేరుకుంటున్నాయన్నారు. తిమ్మారెడ్డిపల్లి కాలువ నుంచి కొండపాక, దమ్మకపల్లి, సిరసనగండ్ల గ్రామాల చెరువుల నుంచి కాలువ ద్వారా మర్పడగ చెరువును నింపాలని కోరారు. గ్రామానికి చెందిన సెల్ బాల్ నర్సయ్యతో పాటు పలువురు రైతులున్నారు.

పోగొట్టుకున్న మొబైల్ 45 రోజుల్లో రికవరీ



నవతెలంగాణ-మెదక్

పోగొట్టుకున్న మొబైల్‌ను 45 రోజుల వ్యవధిలోనే రికవరీ చేసినట్లు అదనపు ఎస్పి. అడ్మిన్.ఎస్.మహేందర్ తెలిపా రు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ.. రామాలయం ఆలయంలోని శివాలయం లో పూజారి అయిన అమ్మనగారి కృష్ణ రావు గుడిలో మొబైల్‌ను 2024 డిసెంబర్ 24న పోగొట్టుకున్నారు. అతను వెంటనే పోలీస్ స్టేషన్‌కు వచ్చి దరఖాస్తు ఇవ్వగా వెంటనే ఫోన్ నెంబర్‌ను ఐఎంఈఐ నంబర్‌ను సంబంధిత సీఈఐఆర్ పోర్టల్ నందు అప్లోడ్ చేశామన్నారు. సీఈఐఆర్ పోర్టల్ నుంచి సమాచారం సేకరించి మొబైల్ దొరికిన వ్యక్తికి ఫోన్ చేసి మొబైల్‌ను మెదక్ జిల్లా పోలీస్ కార్యాలయంకు పంపించమని చెప్పామన్నారు. పంపించని పక్షంలో చట్ట పరమైన చర్యలకు సిద్ధమౌతామని చేప్పామన్నారు. వెంటనే కొరియర్ ద్వారా జిల్లా పోలీస్ కార్యాలయానికి మొబైల్ ను పంపించారన్నారు. కాబట్టి మొబైల్ పోయిన వెంటనే ధైర్యని కోల్పోకుండా సీఈఐఆర్ పోర్టల్‌లో నమోదు చేసుకోవాలని సూచించారు. మొబైల్ ను బాధితుడికి అందించడంలో కృషి చేసిన విజయ్, ఎం.మహేందర్ గౌడ్‌లను అభినందించారు.

పోలింగ్ స్టేషన్‌లపై అభ్యంతరాలను తెలపండి



నవతెలంగాణ-శివ్వంపేట

త్వరలో జరగబోయే జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలకు సంబంధించి ప్రతి గ్రామపంచా యతీకి ఒక పోలింగ్ స్టేషన్‌ను ఖచ్చితంగా ఏర్పాటు చేయడం జరుగుతుందని, పోలింగ్ స్టేషన్‌లపై ఏవైనా అభ్యంతరాలు ఉంటే తెలియ జేయాలని అసిస్టెంట్ జిల్లా ఎన్నికల అథారిటీ అధికారి, ఎంపీడీఓ నాగేశ్వర్ అన్నారు. మంగళవారం ఎంపీడీఓ కార్యాలయంలో పోలింగ్ స్టేషన్ జాబితాను ప్రదర్శించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ..మండలంలో 12 ఎంపీటీసీ స్థానా లకు గాను గ్రామపంచాయతీల వారిగా మొత్తం 65 పోలింగ్ స్టేషన్‌లను ఏర్పాటు చేయుటకు నిర్ణయించడం జరిగినదని, పోలింగ్ స్టేషన్‌లపై అభ్యంతరాలను ఈనెల 13వ తేదీ వరకు ఎంపీడీఓ కార్యాలయంలో తెలియజేయవచ్చునన్నారు. పోలిం గ్ స్టేషన్ లపై అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులతో 13న మండల పరిషత్ కార్యాలయంలో ప్రత్యేక సమావేశం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.ఎంపీఓ తిరుపతి రెడ్డి, సీనియర్ అసిస్టెంట్ నరేందర్ రెడ్డి, జూనియర్ అసిస్టెంట్ స్వామి, పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు

నవతెలంగాణ
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట
బుధవారం | 12 ఫిబ్రవరి 2025 | www.navatelangana.com

శానిటేషన్ వాటర్ సప్లైపై ప్రత్యేక దృష్టి పెట్టాలి

-అడిషనల్ కలెక్టర్, మున్సిపల్ స్పెషల్ ఆఫీసర్ అబ్దుల్ హమీద్

నవతెలంగాణ-హుస్నాబాద్‌రూరల్



ఆస్తి పన్ను, శానిటేషన్, వాటర్ సప్లై పై ప్రత్యేకంగా దృష్టి సాధించాలని అడిషనల్ కలెక్టర్, మున్సిపల్ స్పెషల్ ఆఫీసర్ అబ్దుల్ హమీద్ అధికారులను ఆదేశించారు. మంగళవారం హుస్నాబాద్ మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ అధికారులకు సమావేశం ఏర్పాటు చేశారు. కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నక్ష కార్యక్రమానికి రాష్ట్రంలో 16 మున్సిపాల్టిలతోపాటు హుస్నాబాద్ మున్సిపాలిటీ కూడా పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేశారన్నారు. పట్టణ అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలిపారు. ఈ సమావేశంలో కమిషనర్ టీ మల్లికార్జున్, మేనేజర్ భూమానందం, ఏఈ మహేష్ , జేఏఓ ఆరతి ఆర్ఐకనకయ్య, ఇన్చార్జి సానిటరీ ఇన్స్పెక్టర్ శంకర్, మున్సిపల్ అధికారులు, వార్డ్ ఆఫీసర్లు, బిల్ కలెక్టర్‌లు పాల్గొన్నారు.

తడి పొడి చెత్త వేరువేరుగా ఇవ్వాలి

నవతెలంగాణ-గజ్వేల్



తడి పొడి చెత్త వేరువేరుగా ఇవ్వాలని మున్సిపల్ కమిషనర్ గోలుకొండ నరసయ్య సూచించారు. మంగళవారం మున్సిపల్ పరిధిలోని పలు వార్డులో జరుగుతున్న మరమ్మతులతో పాటు ఇంటి పన్నులు, నల్ల బిల్లుల వసూలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..చెత్త సేకరణతో పాటు మున్సిపల్ చెల్లించవలసిన ఇంటి బిల్లులు చెల్లించాలని ప్రజలకు సూచించారు. బిల్లులు చెల్లించి అభివృద్ధికి సహకరించాలన్నారు. అదేవిధంగా 14 వార్డులో తాగునీటి సమస్యకు కారణమైన పైప్ లైన్‌ను మరమ్మతులు చేయించినట్లు తెలిపారు. 16 వార్డులో కల్వర్టు మరమ్మతులు చేపట్టినట్లు అన్నారు. మున్సిపల్ పరిధిలో డ్రైనేజ్ క్లీనింగ్, రోడ్ల పరిశుభ్రత, ఇంటి పన్నులు వసూళ్లపై ప్రత్యేక దృష్టి పెట్టినట్లు అన్నారు. శానిటేషన్ సిబ్బంది కి కొన్ని విషయాలు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో శానిటేషన్ ఇన్స్పెక్టర్ రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

ఇసుక అక్రమ నిల్వలపై టాస్క్ ఫోర్స్ దాడి..

-ఇసుక నిల్వల స్వాధీనం..జేసీబీ యంత్రం పట్టివేత

-కేసు నమోదు:ఎస్ఐ క్రిష్టారెడ్డి

నవతెలంగాణ-బెజ్జంకి




ఇసుక పోయడం.. తరలించడం శీర్షికతో సోమవారం నవతెలంగాణ దినపత్రిక డిజిటల్ వార్త.. మంగళవారం అనుమతుల ఆసరాతో ఇసుక అక్రమ రవాణ శీర్షికతో నవతెలంగాణ దినపత్రిక కథనాన్ని ప్రచురించింది. వరుస కథనాలకు స్పందించిన టాస్క్ ఫోర్స్ అధికారులు స్థానిక పోలీసులతో కలిసి మండల పరిధిలోని గాగీల్లపూర్ గ్రామ శివారులో అక్రమ ఇసుక నిల్వలపై దాడులు నిర్వహించారు. ఇసుక అక్రమ నిల్వలు నిర్వహిస్తూ జేసీబీ యంత్రం సహాయంతో ఎలాంటి అనుమతుల్లేకుండా జేసీబీ యంత్రం యాజమాని శ్రీను, డ్రైవర్ రాజేశ్(21) ఇరువురు ఇసుకను ఇతర ప్రాంతాలకు తరలిస్తున్నారనే సమాచారం మేరకు ఇసుక నిల్వలను స్వాధీన పర్చుకుని జేసీబీ యంత్రాన్ని పోలీస్ స్టేషనుకు తరలించినట్టు టాస్క్ ఫోర్స్ అధికారులు తెలిపారు. ఇసుక అక్రమ రవాణకు పాల్పడుతున్న జేసీబీ యంత్రం యాజమాని, డ్రైవర్ పై కేసు నమోదు చేసినట్టు మంగళవారం ఎస్ఐ క్రిష్టారెడ్డి తెలిపారు.

స్పందన

నేషనల్ హైవే పనులకు సర్వే చేసిన అధికారులు

-ఆందోళనలో రైతులు

నవతెలంగాణ-కొండపాక



నేషనల్ హైవే రోడ్డు నిర్మాణ పనుల కోసం అధికారులు కొండపాక మండలం వెలికట్ట, దుద్దెడ, జప్తి నాచారం శివారు ప్రాంతాల్లో మంగళవారం సర్వే చేశారు. సూర్యాపేట నుంచి సిరిసిల్ల వరకు గల నేషనల్ హైవే మండలంలోని పలు ప్రాంతాల గుండా వెళ్తుంది. ఎక్కడి నుంచి వెళ్తుంది అన్న విషయాన్ని అధికారులు సర్వే పనులు చేశారు. వెలికట్ట శివారులో రింగు రోడ్డు అక్కడ నుంచి టోల్గేట్ సమీపం వరకు ఫ్లైఓవర్ వేయనున్నారు. రాజీవ్ రహదారి టోల్ గేటు సమీపం నుంచి మర్పడగ రోడ్డు వైపు హైవే నిర్మాణం జరగనుంది. దీనికోసం సుమారు 150 ఫీట్ల రోడ్డు వెడల్పు కార్యక్రమం చేయనున్నట్లు సమాచారం. అందుకోసం అధికారులు హద్దులు గుర్తించారు. దాంతో భూములు కోల్పోతున్న రైతులు ఆందోళనకు గురవుతున్నారు. పట్టా భూముల నుంచి వెళ్ళడంతో పంట పొలాలకు నష్టం వాటిల్లుతుందని వాపోయారు. అసలు విషయం ఏమిటోనని అధికారులతో ఆయా భూములకు చెందిన రైతులు మాట్లాడారు. ముందుగా భూముల సర్వే నంబర్లు ఆధారంగా సర్వే చేస్తున్నామని ఈ సందర్భంగా అధికారులు తెలిపారు. నేషనల్ హైవే ఏఈ కరుణ, డివిజనల్ సర్వేయర్ వంశీ, మండల సర్వేయర్ గణేష్, ఆర్ఐ బాలకృష్ణ, తదితరులున్నారు.

ఎల్లమ్మ దేవాలయంలో ప్రత్యేక పూజలు చేసిన చెరుకు

నవతెలంగాణ-తొగుట





మండల పరిధిలోని పెద్ద మాసన్ పల్లి ఎల్లమ్మ దేవాలయంలో ప్రత్యేక పూజలు కాంగ్రెస్ దుబ్బాక నియోజకవర్గ ఇంచార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నియోజకవర్గ ప్రజలందరూ ఎల్లమ్మ దయతో సుభిక్షంగా ఉండాలన్నారు. అనంతరం ఎన్ఎస్యుఐ మండల అధ్యక్షుడు బెజ్జనమైన ప్రవీణ్ జ్యోతిల కుమార్తె (ఆధ్య)పుట్టి వెంట్రుకల కార్యక్రమంలో పాల్గొని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గాంధారి లతా నరేంద ర్ రెడ్డి, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు అక్కం స్వామి, తొగుట ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు ఉల్లెంగల సాయి ముదిరాజ్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు లింగాల కృష్ణ, కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు బెజ్జన మైన అనిల్, రాములు, ప్రశాంత్, అంజి, శ్రీను, సాజిద్, కొత్తపల్లి రాజు, భాను, కిషన్ తదితరులు పాల్గొన్నారు.

పీహెచ్ కేంద్రాల్లో నాణ్యమైన వైద్య సేవలు అందించాలి

-జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ బి. పాల్వాన్ కుమార్

నవతెలంగాణ-రాయపోల్





ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో (పీహెచ్‌సీ) ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ బి.పాల్వాన్ కుమార్ అన్నారు. మంగళవారం రాయపోల్ మండల కేంద్రంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరోగ్య కేంద్రాలలో నిర్వహిస్తున్న ఆరోగ్య కార్యక్రమాల పనితీరును రికార్డుల ద్వారా తెలుసుకున్నారు. ఆరోగ్య కేంద్రాలలోని ల్యాబ్‌లో నిర్వహిస్తున్న పరీక్ష నమూనాలను రికార్డులను పరిశీలించారు. ఫార్మసీ గదిలో ఉన్న మందులను ఈ ఔషధ రికార్డులను పరిశీలించడం జరిగిందన్నారు. అనంతరం ఆరోగ్య కేంద్రంలో అందుతున్న సేవలను రోగుల వద్దకు వెళ్లి అడిగి తెలుసుకున్నారు. ఆరోగ్య కేంద్రానికి వచ్చిన ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని, ఆస్పత్రికి వచ్చే రోగుల సంఖ్య పెంచాలని, ఫార్మసిస్టులు, ల్యాబ్ టెక్నీషియన్లు రికార్డులను ఎప్పటికప్పుడు అప్డేట్ చేసుకోవాలన్నారు. తెలంగాణ హబ్‌కు రక్త నమూనాలను అధిక సంఖ్యలో పంపించాలన్నారు. డెలివరీ క్యాలెండర్ అంచనా తేదీ తయారు చేసుకొని ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాలు అయ్యేవిధంగా ప్లానింగ్ చేసుకోవాలని ప్రజలకు ఎప్పుడు వైద్య సిబ్బంది అందుబాటులో ఉండాలని సమయపాలన పాటించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ డిప్యూటీ డిఎంహెచ్వో డాక్టర్ శ్రీనివాస్, ఆరోగ్య కేంద్ర వైద్య అధికారి డాక్టర్ మహరాజ్ బల్లా, సిహెచ్ఓ రవీందర్ రెడ్డి, ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

డైట్ కళాశాలలో సురక్షిత ఇంటర్నెట్ దినోత్సవం

-డిస్ట్రిక్ ఇన్ఫర్మాటిక్స్ ఆఫీసర్ చందన ప్రియ

నవతెలంగాణ-హవేలీఘనపూర్

సురక్షిత ఇంటర్నెట్ దినోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగిందని డిస్ట్రిక్ట్ ఇన్ఫర్మేటిక్స్ ఆఫీసర్ చందన ప్రియ తెలిపారు. మంగళవారం మెదక్ డైట్ కళాశాలలో ఆన్‌లైన్ భద్రత గురించి అవగాహన పెంచడానికి జిల్లా కలెక్టర్ కార్యాలయ ఎన్ఐసి విభాగం సేఫర్ ఇంటర్నెట్ డే, సురక్షితమైన ఇంటర్నెట్ దినోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎన్ఐసి విభాగం నుంచి డిస్ట్రిక్ట్ ఇన్ఫర్మేటిక్స్ అధికారి చందన ప్రియ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రతి సంవత్సరం ముఖ్యంగా పిల్లలు, మహిళలు,యువకులలో ఇంటర్నెట్ సురక్షితమైన బాధ్యతాయుతమైన వినియోగాన్ని ప్రోత్సహించడానికి అవగాహన పెంచడానికి ఫిబ్రవరి రెండవ మంగళవారం ప్రపంచవ్యాప్తంగా సురక్షితమైన ఇంటర్నెట్ దినోత్సవాన్ని నిర్వహించుకుంటారు. ఈ సంవత్సరం, మెరుగైన ఇంటర్నెట్ కోసం కలిసి అనే థీమ్‌తో 11 ఫిబ్రవరి 2025న సురక్షితమైన ఇంటర్నెట్ దినోత్సవాన్ని నిర్వహించుకున్నామని వివరించారు.ఈ కార్యక్రమంలో ఎన్ఐసి నుంచి డిస్ట్రిక్ట్ ఇన్ఫర్మేటిక్స్ విభాగం సిబ్బంది రవితేజ, రాఘవ, రామ్‌చరణ్, కళాశాల ప్రిన్సిపాల్ ఆరిఫ్, విద్యార్థులు సహా ఇతర సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



అశ్రద్ధ.. అభద్రతకు నాందీ..





- మన భద్రత.. మన చేతుల్లో ..
- సీసీ కెమెరాల ఏర్పాటు అందరి బాధ్యత..
- పకడ్బందీగా ప్రజల భద్రత చట్టం అమలు

మారుతున్న కాలానికనుగుణంగా అన్ని రంగాల్లో సీసీ కెమెరాలు ప్రధాన పాత్ర పోషిస్తున్నాయి. సీసీ కెమెరాల ఏర్పాటులో ఎంత అశ్రద్ధగా వ్యవహరిస్తే నేడు అంతగా అభద్రతకు నాంది పలికే పరిస్థితులు నెలకొన్నాయి. సీసీ కెమెరా లు మనకు భద్రతగా నిలుస్తూనే నేరాలు తలెత్తినప్పుడు నిందితులను గుర్తించడంలో చాకచక్యంగా వ్యవహరించి నిజాలు వెలికితీయడంలో సాక్ష్యంగా పని చేస్తున్నాయి. అనుమానాస్పద వ్యక్తుల సంచారం, అవాంఛనీయ సంఘటనల చేదనలో కీలంకంగా వ్యవహరిస్తున్నాయి. సీసీ కెమెరాలు నేడు ప్రతి ఇంటి, వ్యాపార భద్రతకు కంటిపాపల దోహదపడుతు న్నాయి. ప్రతి ఒక్కరూ తమతమ భద్రతకు సీసీ కెమెరాల ఏర్పాటుకు ముందుకు రావాల్సిన ఆవశ్యకతగా మారింది.

నవతెలంగాణ-బెజ్జంకి

మండలంలో 24 గ్రామ పంచాయతీలున్నాయి. ప్రతి గ్రామంలో గతంలో సీసీ కెమెరాలను పోలీస్ శాఖ అధ్వర్యంలో ఏర్పాటుచేశారు. దీంతో కొన్ని నెలలు పూర్తిస్థాయి సీసీ కెమెరాల నిఘాలో మండలం ప్రత్యేకతను చాటింది. సీసీ కెమెరాల నిర్వహణ భారంగా మారడంతో నేడు సీసీ కెమెరాలు పూర్తి స్థాయిలో పని చేయడంలేదు. కోతుల సంచారంతో సీసీ కెమెరాలు పని చేసే అనుసంధాన తీగలు ధ్వంసమవుతున్నాయి. ఎన్ని అవాంతరాలు ఎదురైన సీసీ కెమెరాల పని తీరు నేడు ప్రధానంగా మారింది. సీసీ కెమెరాల ప్రాధాన్యత పెరుగుతున్న దృష్ట్యా ప్రతి ఒక్కరూ అశ్రద్ధ చూపకుండా తమతమ ఇంటి ఆవరణాల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవడం అత్యవసరంగా మారింది.


ఎవరి భద్రత వారి చేతుల్లోనే..

నూతన ప్రజల భద్రత చట్టం అమల్లో ఎవరి భద్రత వారి చేతుల్లోనే అనే నినాదంతో పోలీస్ శాఖ సీసీ కెమెరాల ఏర్పాటుపై ప్రత్యేక శ్రద్ధ చూపుతోంది. ప్రధాన రోడ్లు, కూడళ్లలోని ఇండ్లు, వాణిజ్య దుకాణాల వద్ద సీసీ కెమెరాల ఏర్పాటు తథ్యమనే సంకల్పంతో పోలీస్ శాఖ ప్రత్యేక ప్రణాళిక రుపోందించి అమలు చేస్తోంది. అందరూ సీసీ కెమెరాలు బిగించుకోవడానికి సంసిద్ధమవ్వాలి.

ప్రయోజనాలు..

సీసీ కెమెరాల ఏర్పాటుతో ఎన్నో ప్రయోజనాలున్నాయి. నేరాల నియంత్రణ, ప్రజల భద్రతలో నేడు కీలక పాత్ర పోషిస్తున్నాయి. సీసీ కెమెరాలు పని చేస్తున్న ప్రాంతాల్లో, గ్రామాల్లో నేరాలు గణనీయంగా తగ్గుముఖం పట్టాయి. సీసీ కెమెరాల వల్ల అభద్రతభావం తొలిగిపోతుంది.

పకడ్బందీగా ప్రజల భద్రత చట్టం..



సీసీ కెమెరాలు నేరాల నియంత్రణలో నేడు కీలకంగా మారాయి. శాంతి భద్రతల పరిరక్షించడం పోలీస్ శాఖ కర్తవ్యమే. మారుతున్న కాలానికి అనుగుణంగా శాంతిభద్రతల పరిరక్షణ, నేరాల నియంత్రణకు ప్రజల సహయ సహకారాలు పోలీస్ శాఖకు కీలకం. ప్రజల భద్రతను పకడ్బందీగా అమలు చేయడానికి సీసీ కెమెరాలు ప్రధాన పాత్ర పోషిస్తున్నాయి. ప్రజలు స్వచ్ఛందంగా సీసీ కెమెరాలు ఏర్పాటుచేసుకుని పోలీస్ శాఖకు సహకరించాలి. సీపీ అనురాధ అదేశానుసారం సీసీ కెమెరాల ఏర్పాటు వల్ల కలిగే ప్రయోజనాలు, నష్టాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నాం.

-క్రిష్టారెడ్డి,ఎస్ఐ బెజ్జంకి.

కళాశాలను ఆకస్మికంగా సందర్శించిన జిల్లా కలెక్టర్

నవతెలంగాణ-సిద్దిపేట

జిల్లా కలెక్టర్ ఎం.మను చౌదరి సిద్దిపేట ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలను ఆకస్మికంగా సందర్శించి, కళాశాలలో విద్యార్థులు చదువుకునేందుకు ఉన్న తరగతి గదులు, లైబ్రరీని, వసతులను పరిశీలించారు. ఎమ్మెస్సీ కంప్యూటర్స్ మొదటి సంవత్సరం విద్యార్థులతో కంప్యూటర్ సైన్స్ సబ్జెక్టుపై కొన్ని ప్రశ్నలు వేసి వారి సబ్జెక్ట్ నాలెడ్జిని పరిశీలించారు. విద్యార్థుల కెరీర్‌లో సాంకేతిక పరిజ్ఞానం చాలా ఉపయోగకరంగా ఉంటుందని, అధ్యాపకుల మార్గదర్శకత్వంలో కంప్యూటర్‌లో అన్ని విభాగాలను శ్రద్ధగా చదువుకోవాలని విద్యార్థులకు సూచించారు. కళాశాల ప్రిన్సిపాల్ జీవన్ కుమార్ కళాశాల ఆవరణను చూపించి 325 మంది విద్యార్థినిలు ప్రస్తుతం కళాశాలలో చదువుతున్నారని, వారికి క్లాస్ రూమ్‌లు సరిపోడం లేదని తెలిపారు. అదనపు తరగతి గదులు, విద్యార్థుల కోసం ఒక హాస్టల్ కావాలని, ఒక సెమినార్ హాల్ కావాలని, కాలేజ్ చుట్టూ అసంపూర్తిగా ఉన్న ప్రహరీ గోడను పూర్తిగా నిర్మించాలని జిల్లా కలెక్టర్‌ను కోరారు. ఈ సందర్భంగా కలెక్టర్ కళాశాలకు అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించేందుకు చర్యలు చేపడతామని తెలిపారు. అనంతరం మహిళ డిగ్రీ కళాశాల పరిసరాల్లోని కాలనీలోని గృహాలకు త్రాగునీరు అందించేందుకు అవసరమైన ట్యాంక్ నిర్మాణానికి కళాశాల ఆవరణ , పక్కనే ఉన్న మియావకి ప్లాంటేషన్‌లో స్థలాన్ని పరిశీలించాలని సిద్దిపేట మున్సిపల్ కమిషనర్ ఆశ్రిత్ కుమార్‌కు సూచించారు.



బైండోవర్ ఉల్లంఘించినందుకు జరిమానా

నవతెలంగాణ-అక్కన్నపేట

హుస్నాబాద్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని అక్కన్నపేట మండల కుందనవానిపల్లె గ్రామనికి చెందిన బానోతు సుగుణ అనే మహిళ గతంలో గుడుంబా తయారీ చేసి అమ్ముతూ పట్టుబడగా అక్కన్నపేట తహసీల్దార్ ముందు బైండోవర్ చేశామని, ఇటీవల మరోసారి గుడుంబా అమ్ముతూ పట్టుబడి, బైండోవర్ నిబంధనలు ఉల్లంఘించినందుకు, అక్కన్నపేట తహసీల్దార్ అనంతరెడ్డి ఆదేశాల మేరకు రూ.50వేలు జరిమానా విధించారని హుస్నాబాద్ ఎక్సైజ్ సీఐ పవన్ మంగళవారం మీడియా సమావేశంలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్టేషన్ పరిధిలో ఎవరైనా గుడుంబా తయారీ, రవాణా, అమ్మకం చేసినా, గుడుంబా తయారీదారులకు బెల్లం పటికలు సరఫరా చేసినా కఠిన చర్యలు తీసుకోవడమే కాకుండా పీడీ యాక్టు నమోదు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ ఎక్సైజ్ ఎస్సైలు రూప, దామోదర్, కానిస్టేబుల్స్, తదితరులు, పాల్గొన్నారు.



ఎన్నికలు ప్రశాంతమైన వాతవరణంలో నిర్వహించుకోవాలి

నవతెలంగాణ-మద్దూరు

రానున్న స్థానిక సంస్థల ఎన్నికలు ప్రజలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని చేర్యాల సీఐఎల్ శ్రీను కోరారు. ఈ సందర్భంగా మండలంలోని మర్మముల గ్రామంలో ప్రజలకు అవగాహన కల్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఎలాంటి గొడవలకు పోకుండా సామరస్యంగా శాంతియుతంగా నర్వహించుకోవాలని కోరారు. గ్రామంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండేందుకు ప్రతి ఒక్కరు సీసీ కెమెరాలు ఏర్పాటుకు ముందుకు రావాలని కోరారు. సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, యువత గంజాయికి డ్రగ్స్‌కు మత్తు పదార్థాల జోలికి వెళ్లొద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ విజయ్ కుమార్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



వ్యవసాయ అధికారిని సస్పెండ్ చేయాలి

- సీసీఐ (పత్తి) కొనుగోళ్లలో విచారణ జరపాలి
- సీపీఐ(ఎం) నాయకుడు శివరాజ్ డిమాండ్

నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్



హుస్నాబాద్ మండలంలో పత్తి పంట సాగు చేయకుండా చేసినట్లుగా ఏఈవోల సంతకాలను ఫోర్జరీ చేసి, దళారులతో కుమ్మక్కై వ్యాపారుల పేరు మీద కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సీసీఐ) కి పత్తికి ధ్రువీకరణ పత్రాలు రాసి ఇచ్చిన హుస్నాబాద్ ఏవోను తక్షణమే విధుల నుంచి తొలగించాలని సీపీఐ(ఎం) నాయకులు జి.శివరాజ్ మంగళవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. మండలంలోని ఆయా గ్రామాల్లో ఏఈవోల క్లస్టర్ పరిధిలో ఎటువంటి సమాచారం లేకుండానే ధ్రువీకరణ పత్రాలపై ఫోర్జరీ సంతకాలు చేసి ఏవో టోకెన్లు జారీ చేశారన్నారు. దళారుల తోటి కుమ్మక్కై 200, 300 ఎకరాలపైగా ఫోర్జరీ సంతకాలు చేసి ధ్రువీకరణ పత్రాలు వ్యాపారులకు రాసిచ్చారన్నారు. సీసీఐ పత్తి మార్కెటింగ్ అధికారులు, మండల వ్యవసాయ అధికారి వ్యాపారులు, దళారులతో కుమ్మకై ఈ అక్రమాలకు పాల్పడ్డారని ఆరోపించారు. సీసీఐ అధికారులు, హుస్నాబాద్ మార్కెట్ కార్యదర్శి, వ్యాపారులు, జిన్నింగ్ మిల్లులతో కుమ్మక్కైరని అన్నారు. తక్షణమే జిల్లా అధికారులు పూర్తిస్థాయిలో విచారణ జరిపి బాధ్యులను విధుల నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. లేనియెడల హుస్నాబాద్ ఏడీ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు.

ఐనాపూర్ పంచాయతీ కార్యదర్శిని సస్పెండ్ చేయాలి

- సీపీఐ(ఎం) మండల కార్యదర్శి తాడూరి రవీందర్ డిమాండ్
- సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో ఎంపీడీవో ఆఫీస్ ముందు ధర్నా





నవతెలంగాణ-కొమురవెల్లి

గ్రామ సమస్యలను పట్టించుకోకుండా అవినీతికి పాల్పడుతూ ప్రజలను వేధింపులకు గురిచేస్తు ప్రజలకు అందుబాటులో లేకుండా ఉంటున్న ఐనాపూర్ పంచాయతీ కార్యదర్శి బాలరాజును సస్పెండ్ చేయాలని సీపీఐ(ఎం) పార్టీ మండల కార్యదర్శి తాడురీ రవీందర్ డిమాండ్ చేశారు. పంచాయతీ కార్యదర్శి సస్పెండ్ చేయాలని ఎంపీడీవో కార్యాలయం ముందు సీపీఐ(ఎం) పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల నాయకులు తేలు ఇస్తారితో కలిసి మాట్లాడుతూ..గ్రామంలో ఇంటి పన్నులు, పింఛన్ల విషయంలో అక్రమంగా డబ్బులు వసూలు చేస్తూ అవినీతికి పాల్పడుతున్నార ని ఆరోపించారు. ఇవే కాకుండా గ్రామంలో అతనిపై ఉన్నతాధికారులకు కంప్లైంట్ చేసిన వారిపై పక్ష సాధింపులకు వెళ్త వికలాంగుల పింఛన్, వృద్ధాప్య వితంతు పింఛన్లను ఆపుతున్నాడని ఆరోపించారు. ఇంటి అనుమతులను రద్దు చేస్తానని, మిషన్ భగీరథ కనెక్షన్ ఇవ్వనని భయభ్రాంతులకు గురి చేస్తున్నాడని మండిపడ్డారు. పంచాయతీ కార్యదర్శిపై తక్షణం చర్య తీసుకోవాలని డిమాండ్ చేశారు. గ్రామంలో పంచాయతీ కార్యదర్శి సుమారు నాలుగు సంవత్సరాల నుంచి ఇక్కడ విధులు నిర్వహిస్తున్న బాలరాజు పంచాయతీ నిధులు ట్రెజరీలో జమ చేయకుండా వ్యక్తిగతంగా వాడుకొన్నడని తెలిపారు. డీఎల్‌పీఓ ఎంక్వయిరీకి రాగానే నగదుగా ఉన్నాయని చెప్పడం పలు అనుమానాలకు దారితీస్తుందన్నారు. గ్రామంలో నిర్మించిన రైస్ మిల్ విషయంలో ఇంటి నెంబరు అలాట్మెంట్ చేసి వారి దగ్గర కూడా రూ.19 వేలు వసూలు చేశాడన్నారు. ఉన్నతాధికారులు ఇతడిపై చర్యలు తీసుకొని గ్రామ ప్రజా ధనాన్ని కాపాడాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో గ్రామం ప్రజలను ఏకం చేసి పోరాటం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల నాయకులు పూల్లంపల్లి సాయిలు, తాడూరి మల్లేశం, సీపీఐ(ఎం) గ్రామ కార్యదర్శి కానుగుల రాజు, సున్నం యాదగిరి, కర్రోళ్ల ఎల్లయ్య, ఎండి గోరెమియ, దండు శంకర్, పబోజు నవీన్, రాచకొండ రవి, ఏనుగుల శ్రీనివాస్, పోశయ్య ,అనిల్ , కర్రోళ్ల రాకేష్ తదితరులు పాల్గొన్నారు

హమాలీ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

-సీఐటీయూ జిల్లా కార్యదర్శి కాముని గోపాల స్వామి

నవతెలంగాణ-సిద్ధిపేటరూరల్



హమాలీ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి కాముని గోపాల స్వామి అన్నారు. మంగళవారం సిద్దిపేట రూరల్ మండలం బుస్సాపూర్ గ్రామంలో హమాలీ సంఘం నూతన కమిటీని ఎన్నుకున్నారు. హమాలీ సంఘం అధ్యక్షులుగా మన్నె మల్లేశం, ప్రధాన కార్యదర్శి మద్దూరి శ్రీనివాస్ కొశాధికారి బోళ్ల ఎల్లం, ఉపాధ్యక్షులు మద్దూరి రాములు, సహాయ కార్యదర్శి మన్నెగిరి, కార్యవర్గ సభ్యులు చంద్ర రెడ్డి, చంద్రయ్య మహేష్, నరేష్, రామాంజి, కనకయ్య, బాలరాజు, ప్రశాంత్ ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా గోపాల స్వామి మాట్లాడుతూ..ప్రభుత్వం కార్మికులందరికీ హెల్త్ కార్డులు, ఇన్సూరెన్స్, రెండు జతల యునిఫామ్స్ ఇవ్వాలన్నారు. పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించి అకస్మాత్తుగా చనిపోయిన కార్మికులకు రూ.10 లక్షలు ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హమాలీ సంఘం జిల్లా అధ్యక్షులు మామిడాల కనకయ్య, గౌరవ అధ్యక్షులు మద్దూరి యాదగిరి హమాలీ సంఘం కార్మికులు, పాల్గొన్నారు.

ప్రకృతి వైన్స్ వద్ద మద్యం సేవించి యువకుడు మృతి

నవతెలంగాణ-వెల్దుర్తి



మాసాయిపేట మండల కేంద్రంలోని నేషనల్ హైవే 44 పక్కనే ఉన్న ప్రకృతి వైన్స్ వద్ద మద్యం సేవించి యువకుడు మృతి చెందిన సంఘటన మంగళవారం చోటుచేసుకుంది. చేగుంట ఎస్సై చైతన్య రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం చిన్న శంకరంపేట మండలం ధర్పల్లి గ్రామానికి చెందిన కొల్చారం శంకర్ కూలీ పని చేస్తూ ఉండేవాడని అన్నారు. మందు తాగడానికి మాసాపేటలో ఉన్న ప్రకృతి వైన్స్ వద్దకు వచ్చి మందు తాగుతూ తాగుతూ ఎక్కువై సొలుగుతూ వెనుకకు పడడంతో అపారమ స్థితిలో ఉన్న వ్యక్తిని గమనించి వైన్స్ సిబ్బంది అంబులెన్స్‌కు సమాచారం అందించారన్నారు అంతలోపే మరణించడం జరిగిందన్నారు. కేసు నమోదు చేసి శవ పంచనామా నిర్వహించి పోస్టుమార్టం నిమిత్తం తూప్రాన్ ప్రభుత్వ ఆసుపత్రి తరలించినట్లు ఎస్సై తెలిపారు.

రైలు పట్టాలకు కూత వేట దూరంలోనే వైన్ షాపు ఉండడం అక్కడే తాగి అటువైపు వెళ్లి ఇటు నేషనల్ హైవే వైపు వెళ్లి మద్యం మత్తులో రైళ్లకు ఢీకొని ఇటు నేషనల్ హైవేపై వెళ్తున్న వాహనాలకు ఢీకొని ఎందరో మృత్యువాత పడిన సంఘటనలు ఎన్నో ఉన్నాయని అక్కడున్న వారు అంటున్నారు. వెంటనే వైన్స్ ను వేరే స్థలానికి మార్చాలని కోరారు. ఎక్సైజ్ అధికారులు వైన్స్‌లపై పర్యవేక్షణ లేకనే ఇలాంటి సంఘటనలు పునరావృతం అవుతున్నాయని ప్రజలు అంటున్నారు

వేల్పుగొండలో హెూరా హెూరీగా కుస్తీ పోటీలు

నవతెలంగాణ-టేక్మాల్



మండల పరిధిలోని వేల్పుగొండ గ్రామంలో తుంబురేశ్వర స్వామి జాతర మహెూత్సవంలో భాగంగా మంగళవారం ఆలయ కమిటీ గ్రామ పెద్దల సమక్షంలో కుస్తీ పోటీలు నిర్వహించారు. కొబ్బరికాయ కుస్తీతో మొదలుకొని 5 తులాల వెండి కడేం కుస్తీ వరకూ అంగరంగా వైభవంగ కుస్తీ పోటీలు జరిపారు. ఈ కుస్తీ పోటీలకు మహారాష్ట్ర, కర్ణాటక, నాందేడ్, నిజామాబాద్, జహీరాబాద్, మెదక్ జిల్లా వివిధ ప్రాంతాల నుంచి మల్లయోధులు హాజరయ్యారు. చివరి కుస్తీ నిజామాబాద్ జిల్లా జుకల్ మండలం అంతారం గ్రామానికి చెందిన గంగాధర్, కామారెడ్డి జిల్లా పెద్ద కొడపల్ మండలం బేగంపూర్ తండాకు చెందిన గోపాల్ మల్లయోధుల కుస్తీ హెూరా హెూరుగా కొనసాగింది. చివరకు గంగాధర్ ఫైల్వాన్ చివరి కుస్తీలో గెలుపొందాడు గెలుపొం దిన కుస్తీ ఫైల్వాన్‌కు ఆలయ కమిటీ సభ్యులు గ్రామ పెద్దలు 5 తులాల వెండి కడెం బహూకరిం చారు. అనంతరం స్వామివారిని దర్శించుకుని దివెనలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి రాఘవేందర్ గ్రామ పెద్దలు అబ్బాయి సాయిలు, నీరుడి దాసు, మూడ నర్సింలు, తుపాకీ లక్ష్మణ్ చాకలి శ్రీరాములు రాఘవేందర్ ఆకుల రాములు గ్రామ పెద్దలు వివిధ గ్రామాల ప్రజలు యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.